నవతెలంగాణ

1

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 03 ఏప్రిల్ 2023





గాయపడిన వ్యక్తికి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ పరామర్శ



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ కు చెందిన ప్రమాదానికి గురై కాలుకు దెబ్బ తగిలిన బీఆర్ఎస్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల మహేశ్వరచారిని మాజీ మంత్రి అజ్మీర చందులాల్ కుమారుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రహ్లాద్ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. పార్టీ కార్యకర్తలు నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. మండల మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్, రావు, యాలం విక్రమ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

నవతెలంగాణ-ఆత్మకూర్

నేడు సోమవారం నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీఐ కుమార్ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో ఎవరైనా వ్యక్తులు ఉన్నట్లయితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరిధిలోని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని సీఐ ఆదేశించారు. పగడ్బందీగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్సైలు ప్రసాద్, అనిల్, తదితరులు ఉన్నారు..



జర్నలిజానికి పూర్వ వైభవం తేవాలి

- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రస్తుత సమాజంలో కొంతమేర జర్నలిస్టులకు గౌరవం తగ్గిందని, నైతికతతో విధులు నిర్వహిస్తూ జర్నలిజానికి పూర్వ వైభవం తెచ్చేదిశగా పాత్రికేయులు చిత్త శుద్ధితో పనిచేయాలని రాష్ట్ర అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ఆదివారం సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లాలోని పాత్రికేయులకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పట్ల గౌరవం కొంతమేర తగ్గిందని, యూట్యూబ్, డిజిటల్ మీడియా వచ్చిన తరువాత చాలా తప్పుడు వార్తలు ప్రచారం కావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంతో పోటీపడుతూ వార్తలు సేకరించాల్సి ఉంటుందని, జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా వారి నైపుణ్యాలు అభివద్ధి చేసేందుకు ప్రెస్ అకాడమీ శిక్షణ తరగ తులు నిర్వహిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో శిక్షణ తరగతులు ముగించామని, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 1200 మంది జర్నలిస్టులు శిక్షణ అందించామని అన్నారు. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు రోజులపాటు నిష్ణాతులైన ప్రతినిధులచే శిక్షణ అందించడం జరిగిందని దీన్ని పాత్రికేయులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో వార్త ప్రచారం వేగంగా జరుగుతుందని, ఒక తప్పుడు మాట మాట్లాడినా వెంటనే వ్యాప్తి చెంది అప్పటి వరకు ఉన్న పేరు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.జర్నలిస్టులు నైతికతతో ఉండాలని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, ప్రస్తుత సమయంలో అధికంగా మిస్ ఇన్ఫర్మేషన్ తప్పుడు వార్తలు అధికమవుతున్నాయని, దీని నివారణకు జర్నలిస్టులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. సమాజంలో జరుగుతున్న కొత్త కొత్త పరిమాణాలను గుర్తిస్థాయిలో విశ్లేషించి ప్రజలకు వాస్తవాలు తెలిసే విధంగా జర్నలిస్టులు పనిచేయాలని, ఉదాహరణకు ఆదానిపై ఇటీవల వచ్చిన రిపోర్ట్ సారాంశం పరిశీలించి, వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ వార్తలు రాయడం వల్ల ప్రజలలో జర్నలిస్టులకు గౌరవం మర్యాద పెరుగుతాయని ఆయన పేర్కొన్నా రు. రాజకీయ వార్తలు సంబంధించి కవర్ చేసే సమయంలో వార్తాపత్రికలలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు వాడే అసభ్యకర పదజాలం రాకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. జిల్లాలోని జర్నలిస్టులకు రెండు రోజుల నిర్వహించిన శిక్షణ తరగతులు తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ఆటపాటలతో ప్రారంభించి అధ్యాపకుల ట్రెనింగ్ క్లాసులతో విజయవంతంగా ముగిశాయి, రెండు రోజులపాటు జర్నలిస్టులకు మధ్యాహ్న భోజనం, టీ స్నాక్స్ అందించడం జరిగింది.కార్యక్రమం అనంతరం జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ సర్టిఫికెట్లు బ్యాగులను అందించారు. అనంతరం జిల్లాలోని వివిధ పత్రిక సంఘాల నాయకులు ప్రెస్ అకాడమీ చైర్మన్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గంటల చక్రపాణి, సీనియర్ జర్నలిస్టులు, జిల్లా మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

'స్టేషన్'లో 'ఆత్మీయత' ఏదీ..?

- ఆహ్వానం అందకపోవడంపై 'కడియం' అసంతృప్తి


నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అసమ్మతిరాగం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య విభేధాలు మరోమారు బహిర్గతమయ్యాయి. ఇటీవల వేలేరు మండలంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లను ఆహ్వానించారే కాని ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆహ్వానించకపోవడంపై 'కడియం' తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గం నుండి గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తనను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజయ్య, జానకిపురం సర్పంచ్ ఎపిసోడ్ మరిచిపోకముందే మళ్లీ బీఆర్ఎస్‌లో ముసలం ప్రారంభమైంది. ఎన్నికలు వస్తున్న తరుణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించి అందరినీ కలుపుకుపోవాలని సూచించినా, భిన్నంగా 'స్టేషన్'లో జరుగుతుండడం చర్చనీయాంశంగా మారింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అసమ్మతి నిత్యం చర్చనీయాంశంగా మారుతుంది. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య, జానకీపురం సర్పంచ్‌ల వివాదం మరిచిపోకముందే తాజాగా మళ్లీ 'కడియం' స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాలు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. తాజాగా వేలేరులో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి 'కడియం'ను ఆహ్వానించకపోవడంపై 'కడియం' ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనుల విషయంలో, ఎన్నికలలో సహాయం తీసుకొని అధికారిక, పార్టీ కార్యక్రమాల్లో మాత్రం నన్ను ఆహ్వానించడం లేదని, ఈ విషయం సీఎం కేసీఆర్ దృష్టిలో వుందని స్పష్టం చేశారు. వేలేరులో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సమావేశానికి 'కడియం'ను ఆహ్వానించలేదు. ఈ విషయంపై 'కడియం' తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఆత్మీయ సమ్మేళనం..

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంతో నియోజకవర్గాల్లో పార్టీలో ఐక్యత ఏర్పడడానికేనని ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి ఆత్మీయ సమ్మేళనానికే నన్ను ఆహ్వానించకపోవడం పట్ల 'కడియం' అసహనం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య, మరోవైపు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. వీరిద్దరి మధ్య రాజకీయ వైరం కొనసాగుతుంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రెండోసారి శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం 'కడియం' తీవ్రంగా పట్టుపట్టారు. పార్టీ అధిష్టానం 'కడియం'ను బుజ్జగించి ఎమ్మెల్సీ పదవిని కట్టపెట్టింది. కేబినెట్‌లోకి మాత్రం 'కడియం'ను తీసుకోలేదు. ఈ విషయంలో 'కడియం' వర్గంలో అసంతృప్తి వున్నా ఆ వర్గం సంయమనం పాటిస్తుంది. వచ్చే ఎన్నికల్లోనైనా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని 'కడియం' ఇప్పటి నుండే గట్టి ప్రయత్నం చేస్తున్నారు. వేలేరులో మంత్రి కేటీఆర్ పర్యటన



సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభ 'తాటికొండ', 'కడియం'ల మధ్య బలప్రదర్శనగా మారిన విషయం విదితమే. ఈ బహిరంగసభ సందర్భంగా ప్రజలు 'కడియం' వైపు వున్నట్లు కనిపించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో 'కడియం'ను ఒంటరి చేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తు న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఇద్దరు నేతల మధ్య ఎత్తులు, పైఎత్తులతో రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఈ నేపథ్యంలోనే వేలేరులో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి 'కడియం'ను 'తాటికొండ' ఆహ్వానించలేదని పలువురు సీనియర్ నేతలు భావిస్తున్నారు. ఈ విషయంలో 'కడియం' వర్గం తీవ్ర ఆగ్రహంతో వుంది. ఈ విషయంలో 'కడియం' వర్గం పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. అందుకే 'కడియం' ఈ విషయంలో సీఎం దృష్టిలో వుందని స్పష్టం చేశారని పరిశీలకులు భావిస్తు న్నారు. ఏదేమైనా ఈ తాజా వివాదం మరోమారు 'స్టేషన్'లో రాజకీయ వేడిని పెంచింది.

నేటి నుంచి పది పరీక్షలు.. అన్ని ఏర్పాట్లు పూర్తి

- విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య





నవతెలంగాణ- తాడ్వాయి

పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి సోమవారం నుంచి ప్రారంభం కానుండగా, మండల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు పరీక్షలు జరగనున్నాయి. మండల వ్యాప్తంగా మేడారం, ఇందిరానగర్ (తాడ్వాయి మండల కేంద్రం) అనే రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఇందిరానగర్, నార్లాపూర్, కాటాపూర్, బీరెల్లి నాలుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, కోడిశెల, ఊరటం, మేడారం, తాడ్వాయి నాలుగు ఆశ్రమ పాఠశాలలు, ఒక కేజీబీవీ మొత్తం మండల వ్యాప్తంగా 265 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాన్నారు. 265 మంది విద్యార్థుల కు గాను మేడారం, ఇందిరానగర్ అను రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మేడారం పరీక్షా కేంద్రంలో కోడిశెల బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల 18 మంది, నారాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 8 మంది, ఊరటం ఆశ్రమ పాఠశాల 25 మంది, మేడారం ఇంగ్లీష్ మీడియం 99 మంది మొత్తం 150 మంది విద్యార్థులు మేడారం పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నారు. తాడ్వాయి ఇంద్రనగర్ పాఠశాల పరీక్షా కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తాడ్వాయి 45 మంది, జడ్.పి. హెచ్.ఎస్ ఇందిరానగర్ హై స్కూల్ లో 12 మంది, కేజీబీవీ లో 23 మంది, జడ్.పి.హెచ్.ఎస్ కాటాపూర్ హైస్కూల్లో 26 మంది, జడ్.పి.హెచ్.ఎస్ బీరెల్లి లో 9 మంది మొత్తం 115 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయమన్నారు. మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ఇందిరానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం విద్యార్థులు 265 మంది విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలను ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 3 గంటల పాటు పరీక్ష జరగనుంది. విద్యార్థులను గంట ముందు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. గరిష్టంగా ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే వారిని మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తారని అధికారులు స్పష్టం చేశారు. 9:35 దాటితే ఎట్టి పరిస్థితులను పరీక్షకు అనుమతించవమని ఎంఈఓ సాంబయ్య తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు మంచినీటి ఫ్యాను బెంచీలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య పేర్కొన్నారు.



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

నవతెలంగాణ- హనుమకొండ

ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. సోమశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జరిగిన హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేవని, నాలుగు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించి న్యాయస్థానాల కేసుల పేరుతో అర్ధాంతరంగా వాయిదా వేయడాన్ని ఖండించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని న్యాయస్థానాల్లో ఉన్న స్టేను ఎత్తి వేయించాలని డిమాండ్ చేశారు. పండిట్, పీఈటీల పదోన్నతులు చేపట్టాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ప్రతినెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని అన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి పెండెం రాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మూడు విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిటీని నియమించాలని,. మధ్యంతర భతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని దీక్ష చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి ని అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ ,డి నవీన్ కుమార్ , మోజెస్, పి చంద్రయ్య, సిహెచ్ లింగారావు ,ఏ రాజా రామ్, జి భాస్కర్ రావు, తిరునగరి శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కే సదానందం సభ్యులు మెరుగు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు



నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీ లోకి మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం వచ్చినట్లు సమాచారం మేరకు ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంకటాపురం సర్కిల్ పరిధిలోని మండ లాల్లో పోలీసులు అప్రమత్తం అయ్యారు. మావోయిస్టు హిట్ లిస్ట్‌లో వున్న నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మావోయిస్టుల ఫొటోలతో కూడిన వాల్ పోస్టర్లు విడుదల చేసి, సమాచారం మాకు బహుమతి మీకు అంటూ మావోయిస్టుల సమాచారం అందించాలని ప్రకటన విడుదల చేశారు. సమాచారం అందించినవారికి 20లక్షలు అందిస్తూ వారి సమాచారం గోప్యంగా వుంచబడునని మండల ప్రజానీకాన్ని కోరారు. అటవీ ప్రాంత గ్రామాలలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ లతో అనుమానితుల గురించి గాలింపు చర్యలు, ఒకవైపు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ చత్తీష్ ఘడ్ సరిహద్దు ప్రాంతంలో డ్రోన్ కెమెరాలతో మావోయిస్టుల కదలికల గురించి అడవులనుసైతం ఏరియల్ సర్వేతో జల్లడపడుతున్నారు. గ్రామాల్లోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలకు నిరంతర విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ అంతరాయం లేకుండా ఆదివారం చెట్ల కొమ్మలను తొలగించినట్లు లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో రాంచంద్రరావు మాట్లాడుతూ వేసవికాలం గాలి దుమారాలు అధికంగా వస్తాయి ఇలాంటి సమయంలో చెట్ల కొమ్మలు ఊగి విద్యుత్తు లైనులకు తాకడం వల్ల విద్యుత్తు అంతరాయం ఏర్పడడమే కాకుండా నష్టం కూడా జరుగుతుంది. ముందస్తుగానే చెట్ల కొమ్మలను తొలగించినట్లయితే ప్రమాదాలకు నష్టాలకు ఆస్కారం ఉండదు కనుక నిరంతరాయంగా విద్యుత్తు అందించాలని లక్ష్యంతో ఈరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమయంలో విద్యుత్తు అంతరాయం కలిగినప్పటికిని సహకరించిన విద్యుత్తు వినియోగదారులకు రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. లైన్మెన్ లు కమలాకర్ రావు, సుధీర్ కుమార్, జె ఎల్ ఎం బిక్షపతి, సోమిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్ కు మహానంది జాతీయ పురస్కారం



నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథ పాలకుడు, కవి, కందగట్ల జనార్దన్ కు తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహానంది జాతీయ పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్ పట్టణంలోని శ్రీ త్యాగరాయ గాన సభలో ఆదివారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి వివిధ రంగాలలో సేవలందిస్తున్న సాహితీవేత్తలను తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కార సన్మాన పత్రంతో సత్కార కార్యక్రమాలను చేపట్టారు. సాహితిరంగంలో రెండు దశా బ్దాలుగా సామాజిక అంశాలపై రచనలు చేస్తూ రాణిస్తున్న జనార్దన్ ను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక శాఖ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ వెంకటరమణ, బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, బ్రహ్మశ్రీ డాక్టర్ మాలోజు మోహన్ రావు, బ్రహ్మశ్రీ డాక్టర్ అనిల్ కుమార్ శర్మ, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు, సంస్థ నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్, శాంతి కష్ణ చేతుల మీదుగా సన్మాన పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, మిత్రులు జనార్దన్ ను అభినందించారు.

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 313 వ వర్ధంతి కార్యక్రమం కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్ అధ్యక్షతన జరిగింది. సీనియర్ న్యాయవాది, కేజీకేఎస్ నాయకులు తీగల జీవన్ గౌడ్ హాజరై మాట్లాడారు. వెట్టి చాకిరీకీ వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన వాదులందరిని ఏకం చేసి 12 మంది తో సైన్యం ఏర్పాటు గోల్కొండ కోటపై జెండా ఎగురావేసిన వీరుడు సర్వాయి పాపన్న అన్నారు. అనేక సంవత్సరాల నుండి కెజికెఎస్ ఇతర గౌడ సంఘాలుచేసిన పోరాటల ఫలితంగా ప్రభుత్వం ఇప్పటి కైనా వర్ధంతి సభలు అధికారికంగా జరపడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు బొమ్మగాని సదానందం గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, రేలా విజయ్ పైడిమల్ల భారత్ గౌడ్, అలాగే సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో కూడ జరిగిన కెజికెయస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని గీత పారిశ్రామిక సంఘాల్లో వర్ధంతి సభలు జరిగాయి.

గోవిందరావుపేట : శ్రమజీవుల శ్రామిక రాజ్య స్థాపనె సర్దార్ సర్వాయి పాపన్నకు మనమిచ్చే నిజమైన నివాళి అని కల్లుగీతా కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో రాంపూర్ తాళ్ళ మండువ తాటి వనంలో కంఠమేశ్వర ఆలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఒక సామాన్యమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్య స్థాపన చేశాడన్నారు. పాపన్న స్ఫూర్తితో నేటితరం పనిచేయాలని అన్నారు. సర్దార్ సార్వాయి పాపన్నస్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించడమే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అన్నారు. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కన్వీనర్ జక్కు రణదీప్ గౌడ్, బొమ్మగోని షణ్ముఖ్ గౌడ్, పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, బొమ్మగోని చరణ్ తేజ్ గౌడ్, జక్కు బిక్షపతిగౌడ్ జక్కు మొగిలి గౌడ్, బొమ్మగోని జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ తాటి వనంలోని కంఠమహేశ్వరుడు ఎల్లమ్మ ఆలయం వద్ద తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నరసయ్య గౌడ్, ముస్తాధరు గడ్డం శ్రీధర్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని ప్రతి జిల్లా కేంద్రంలో జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మెమోను జారీ చేయడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ కలుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులిచిన నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రమజీవుల రాజ్యం సాధించడమే పాపన్నకు నిజమైన నివాళి అన్నారు. నేడు అధికారం సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, దానిని కష్టించి పని చేసే శ్రమజీవులు లాక్కొని శ్రామిక రాజ్యం స్థాపించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని తెలిపారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా సభ్యుడు పాలకుర్తి రవీందర్, గీతా కార్మిక నాయకులు రంగు సత్యనారాయణ, పాలకుర్తి బాబు, రంగు లాలయ్య, పులి రాజు, లింగాల వెంకన్న, ముంజ ప్రదీప్, ఊరుకొండ స్వామి, రంగు సదయ్య బెల్లంకొండ నాగేష్, తమ్మల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి వేడుకలను అదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, అధ్యక్షుడు మామిళ్ళ వెంకన్న గౌడ్ మార్క కుమార్ గౌడ పాల్గొన్నారు

కాటారం : బహుజన చక్రవర్తి, బడుగు జీవుల ఆశాజ్యోతి, తెలంగాణ అస్తిత్వ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి వేడుకలు కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో కల్లుగీత గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అరిగెల వెంకట్ రాజం గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వెంకట రాజం గౌడ్ మాట్లాడారు. గౌడ సంఘం జిల్లా నాయకులు తిరుపతి గౌడ్, రాయలింగు గౌడు, రవీందర్ గౌడ్, అంజయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని గౌడ సంక్షేమానికి పాటుపడాలని జైగౌడ్ ఉద్యమ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కూనూరు రాకేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని సిద్దాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ చరిత్ర ప్రపంచ సుప్రసిద్ధిగాంచిన లండన్‌లో ఉన్న కేంబ్రిడ్జీ యునివర్సిటీ పాపన్న చరిత్రపై అధ్యయనం చేయించి పుస్తకాలు ముద్రించిందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం లండన్ లోని విక్టోరియా అండ్ అల్బర్ట్ మ్యూజియంలో సర్దార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారత స్వాతంత్ర్యం వచ్చాక భారత మాత కోసం ప్రాణాలర్పించిన పాపన్న మహా రాజ్ చరిత్రని భరత చరిత్రకెక్కించకుండా తొక్కి వేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం పాపన్న చరిత్రను చదువుకునేల సీబీఎస్ఇ పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. పాపన్న చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టాలన్నారు. వెంకటేష్ గౌడ్, వినయ్ గౌడ్, అన్వేష్ గౌడ్ పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడేపాక గ్రామంలో దళిత బహుజన విప్లవ వీరుడు, తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు, మొగల్ పాలకుల గుండెల్లో సింహస్వప్నం సర్దార్ పాపన్న వర్ధంతి వేడుకలను ఆదివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బుర్ర విజయ్ గౌడ్, తడుక నాగరాజు, సాంబయ్య, గట్టు దేవేందర్, కుమారస్వామి, శంకరయ్య, బొల్లపల్లి బిక్షపతి, పోశాల జంపయ్య పాల్గొన్నారు.



బహుజన ముద్దుబిడ్డ సర్దార్ పాపన్న

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎస్ లక్ష్మణ్

నవతెలంగాణ - ములుగు

బహుజన ముద్దుబిడ్డ సర్వాయి సర్దార్ పాపన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్ లక్ష్మణ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని సంక్షేమ భవన్లో ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఆదివారం పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టి అతని ధైర్య సాహసాలతో చిన్న మిత్ర గణంతో మొగలు సమ్రాజాన్నే ఎదిరించి గోల్కొండ కోట పై బహుజన జెండా ఎగర వేసి 7 నెలలు పాలించిన తొలి తరం బహుజన బిడ్డ అని కొనియాడారు. సర్వాయి పాపన్న ములుగు జిల్లా అధ్యక్షులు గుండబోయిన బిక్షపతి గౌడ్,తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘ నాయకులు గుండెబోయిన రవి గౌడ్, గౌడ సంఘ నాయకులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ , జిల్లా గౌడ్ యూత్ ఉపాధ్యక్షులు రంజిత్ గౌడ్, జిల్లా జాక్ ఉపాధ్యక్షులు ఓడ రాజు గౌడ్ ఇతర గౌడ, బిసి కార్యాలయ సిబ్బంది, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, జీవన్ విజయ్ కుమార్, కె.ఐలయ్య, గోపాల్‌చారి పాల్గొన్నారు.



పాపన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

నవతెలంగాణ-హనుమకొండ

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కళ్లెపు వెంకటయ్య కోరారు. ఆదివారం కల్లు గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కళ్లెపు వెంకటయ్య, హనుమకొండ జిల్లా గోపా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను కలుపుకొని 300 ఏళ్ల క్రితమే రాజ్యాధికార స్థాపన చేసిన పాపన్న విగ్రహాలను జిల్లా, మండల, గ్రామాల ముఖ్య కూడళ్లలో ప్రతిష్ఠించాలని కోరారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, కార్యదర్శి వీరస్వామి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వల్లాల గంగాధర్, గోపా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏరుకొండ రమేష్, కంకటి సాగర్ పాల్గొన్నారు.



బహుజనుల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

నవతెలంగాణ-సుబేదారి

బహుజనుల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి కార్యక్రమంను కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి జడ్పీ చైర్మన్, కూడా చైర్మన్ కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కిలాషాపూర్ కోటను కేంద్రంగా చేసుకొని నాటి మొగల్ రాజుల అరాచకాలపై దండెత్తిన మహావీరుడని కొనియాడారు. పాపన్న ధైర్యం, పరాక్ర మానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. "అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతత్వ, నిరంకుశ శక్తులపై పాపన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆయనకు తగిన గౌరవం ఇస్తోందని అన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి, బీసీ సంఘాల నాయకులు, తాళ్లపల్లి రామస్వామిగౌడ్, పులి సారంగపణి గౌడ్, గౌని సాంబయ్య గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజు గౌడ్, బోనాగని యదాగిరి గౌడ్, జనాగం శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, సురేష్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, మార్క రవి గౌడ్, బట్టి శ్యామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబోస్ ను సన్మానించిన రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగే గ్రామానికి విచ్చేసిన పాటల రచయిత చంద్రబోస్ను సన్మానించిన రాష్ట్ర కోఆప్షన్ అధ్యక్షులు ఎండి రాజ మహమ్మద్ ఆదివారం మండలంలోని చల్లగరిగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా సినీ గేయ రచయిత చంద్రబోస్‌ను తెలంగాణ రాష్ట్ర కోఆప్షన్ అధ్యక్షులు ఎండి రాజ్ మహమ్మద్ సన్మానించారు. త్రిబుల్‌ఆర్ తెలుగు చలన చిత్రంలోని నాటు నాటు పాటకు భారతదేశ చలనచిత్ర చరిత్రలో తెలుగు పాటకు మొట్టమొదటిసారిగా ఆస్కార్ అవార్డు రావడం, పాట రచించిన చంద్రబోస్ తెలంగాణ రాష్ట్రంలోని భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగా గ్రామ వాసి కావడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ
సోమవారం 03 ఏప్రిల్ 2023



పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి

- వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ-హన్మకొండ

నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ పనికి తగ్గ పారితోషికం కల్పించాలని వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఆదివారం హనమకొండ ఏకశిల పార్కులో వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక వరంగల్ జిల్లా 2వ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మహిళ ఉద్యోగుల సమావేశం రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ బానోత్ నెహ్రూ చంద్ నాయక్ జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్స్ రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతు నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని , పనికీ తగ్గ పారితోషికం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓషాపాక సందీప్ కుమార్ , సాజన ,సుమతి, గోవర్ధన్ రెడ్డి , కష్ణమూర్తి , జి. జ్యోతి , దేవయాని, రమాదేవి, విజయ , స్వరూప , రజిత పాల్గొన్నారు.



మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి: కాంగ్రెస్

నవతెలంగాణ - కాటారం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీ ఎండగడుతున్నారని తెలిపారు. అందుకే ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బొడ్డు మల్లయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రవీందర్ రావు, సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి,మంత్రి రాజు, వెంకటస్వామి, అశోక్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవానికి ఎమ్మెల్యే ఆరూరికి ఆహ్వానం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ నందుగల మెట్టుగుట్టపై దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, నిత్య హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నేడు సోమవారం నిర్వహించే స్వామివారి రథోత్సవంకు హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, చైర్మెన్ దువ్వ నవీన్, అర్చకులు పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్ శర్మ, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా పోషణ వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని గ్రామపంచాయతిలో అంగన్ వాడి టీచర్లు అన్నపూర్ణ, రజిత,రమ, భారతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోషణ వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు నిత్యం పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా అంగన్ వాడి కేంద్రాల్లో చిన్న పిల్లల తల్లులకు, గర్భిణీలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు.చిన్నారులకు హ్యాండ్ వాష్, అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తోన్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు

- వరల్డ్ పద్మశాలి క్లబ్ అధ్యక్షులు రామ శ్రీనివాస్

నవతెలంగాణ - శాయంపేట

ప్రజలకు వేసవిలో దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని వరల్డ్ పద్మశాలి క్లబ్ అధ్యక్షులు రామ శ్రీనివాస్, స్థానిక ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. శాయంపేట మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ తన తల్లిదండ్రులు కైలాసం, కనకమహాలక్ష్మి, భార్య రమాదేవి స్మారకార్థం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేయగా వారు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్ర రావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ చంద్ర ప్రకాష్ ను అభినందించారు. ప్రతి ఒక్కరూ సమాజసేవకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రవి, పద్మశాలి సంఘం నాయకులు బి. శరత్ బాబు, కూరపాటి సుదర్శన్, బిట్ల రవి, చందా మల్లయ్య పోట్టబత్తిని అశోక్, చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, గ్రామస్తులు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ పశ్చిమలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం

- డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం హన్మకొండ 8 వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలి, దేశానికి కాబోయే యువ నాయకుడు కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ఇప్పుడు నడుస్తున్నయని అన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబం తప్ప ఆయనకు చెంచాగిరి చేసే ఎమ్మెల్యేలు మంత్రులు తప్ప ఎవరు కూడా అభివృద్ధి కాలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ చేసిందేమి లేదని విమర్శించారు. చినుకులు పడితే నగరానికి వరద పోటు తప్పదని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఆస్తులు సంపాదించుకోవడానికి తప్ప అభివృద్ధి చేయడానికి పాటుపడట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీనివాస్, కేదారి భరద్వాజ్, మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్,కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయశ్రీ రజాలి, రేపల్లె రంగనాథ్ కోడిపాక గణేష్,ధనరాజ్, విజయ్,రజిత, గోవర్ధన్, నరసింహచారి సుగుణ, మాధవి, స్వరూప సమ్మయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటలను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు

కాసిందేవ్ పేట గ్రామంలో వడగళ్ల వానతో దెబ్బతిన్న మిర్చి పంటలను అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఇటీవల కురిసిన వడగళ్ల వానకి తడిసి మిర్చి పంటలను జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆదివారం పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో పంటలో పని చేస్తున్న వ్యవసాయ కూలీలతో మాట్లాడి పంట దిగుబడి, నష్టం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో నష్ట పోయామని,తడిసిన పంట వల్ల తెగుళ్ల సోకి వైరస్ బారిన పడే ఉండే విధంగా ఉంది అని వాపోయారు. ఎలాగైనా ప్రభుత్వము మమల్ని ఆదుకోవాలని, వ్యవసాయ పనుల మీద ఆధారపడి బ్రతుకుతున్న వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలని బాధితులు వారి గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



అకాల వడగళ్ల వానకి తడిసి రంగు మారిన పంట వల్ల సుమారు 100 ఎకరాల్లో నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా అన్నారు. బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఎంపిటిసి స్వామి రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు అమర్ సింగ్,మండల మైనారిటీ అధ్యక్షులు రాజా హుస్సేన్,సీనియర్ లియాకత్ అలి,దుగ్యల సలేందర్ రావు, అజార్,సదర్ లాల్,గుండాల భాస్కర్,పోరిక నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫారెస్ట్ నర్సరీపై స్పెషల్ ఆడిట్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జడల పేట గ్రామంలో 2016 నుండి 2021 వరకు నిర్వహించిన ఫారెస్ట్ నర్సరీకి సంబంధించిన రికార్డులను స్టేట్ టీం మానిటరింగ్ వేణు ఎస్ఆర్పి సాంబశివ చారి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఆడిట్ నిర్వహించారు. జడలు పేట గ్రామంలోని ఫారెస్ట్ నర్సరీకి సంబంధించిన రికార్డులను గతంలో సామాజిక తనిఖీ బృందానికి ఇవ్వని కారణంగా ఫారెస్ట్ అధి కారులపై కమీషనర్ రూరల్ డెవలప్మెంట్ వారు స్పెషల్ ఆడిట్ నిర్వహించాలని సామాజిక తనిఖీ బృందానికి



బాధ్యతలు అప్పగించడంతో డిఆర్పి నరేష్ జడల పేటలో డీఆర్ఓ మోహిన్ సమక్షంలో తనిఖీ చేశారు. గ్రామంలో కూలీల వివరాలు సామాగ్రి వివరాలను సేకరించారు. పని జరిగిన వివరాలను కూలీల వద్దకు వెళ్లి వివరాలు సేకరించి డిఆర్డిఓకు పది రోజుల్లో నివేదిక అందిస్తామని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ -తాడ్వాయి

అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆపలేరని ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఉన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ములుగు జిల్లాకు వస్తున్నారని, ఆయనను అడ్డుకుంటారని భయంతో ముందస్తుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులను తెల్లవారుజామున తాడ్వాయి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ సందర్భంగా గజ్జల ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు మీరు, మీ నాయకుడు మోడీ అధికారంలోకి రాగానే వంద రోజులలో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి మోసగించాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుంటే మాదిగల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి గజ్జల నరేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా నాయకులు గజ్జల ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : భారతీయ జనతా పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరిం చిన ఎమ్మార్పీఎస్ నాయకులను కాటారం పోలీ సులు ఆదివారం ముందస్తుగా అదుపులోకి తీసు కున్నారు. కాటారం మండల ఎం ఎస్ పి ఇన్చార్జి చంద్రగిరి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల నాయ కులు మంతెన చిరంజీవి, చిట్యాల సమ్మయ్య, బొడ్డు ఆశయ్య, బొడ్డు రాజబాబు, ఆత్మకూరి శంకర్, తదితర నాయకులను కాటారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గణపురం : ములుగు జిల్లా కేంద్రంలో జరుగుతున్న బిజెపి సమావేశానికి హాజరవుతున్న బండి సంజయ్. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్. కార్యక్రమానికి ముందస్తుగా ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి,, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మండల మహాజన సోషలిస్ట్ పార్టీ కన్వీనర్



ఇంజపెల్లి ప్రవీణ్ కుమార్ ను ఆదివారం గణపురం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఏబిసిడి వర్గీకరణకు పార్లమెంటు సభలో చట్టబద్ధత కల్పించకుంటే పల్లెల్లో పట్టణ వీధులలో బీజేపిని తిరగ బోనివ్వమని హెచ్చరించారు

గోవిందరావుపేట : ములుగు బిజెపి సభకు అంతరాయం కలిగిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. అక్రమ అరెస్టులతో కేసులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఏ బి సి డి వర్గీకరణ, పార్లమెంట్ లో బిల్లును ప్రవేశ పెట్టేంత వరకు ఉద్యమాలని ఆపేది లేదని అన్నారు. ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ చీరాల బలరాం , ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తోకల రాంబాబు, రమేష్, మడికొండ రమేష్ ఉన్నారు.

చిట్యాల: ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని చెప్పి దళితుల్ని మోసం చేసిన బిజెపి ప్రభుత్వ నాయకుల్ని అడ్డుకుంటామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ములుగు జిల్లాలో కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని ఖండించారు. మండల ప్రధాన కార్యదర్శి పార్లపల్లి కుమార్, ఎలుకటి రాజు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుంది : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల సహాయ ఇంచార్జ్ సునీల్ బన్సల్ అన్నారు. బీజేఈపీ బూత్ స్థాయి కార్యకర్త నుంచి ప్రధానమంత్రి వరకు ఎవరైనా ఏ పదవికైన అర్హులేనని అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ బూత్ సభ్యుల సమ్మేళనంలో రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌తో కలిసి సునీల్ బన్సల్ పాల్గొన్నారు. ముందుగా మల్లంపల్లిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని శాంతి స్థూపం నుండి లీలా గార్డెన్ వరకు భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ బన్సల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 324 బూత్ కమిటీలు బూత్ సమ్మేళనంలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కెసిఆర్ లూటీ చేయడా నికేనా అని ప్రశ్నించారు. రాబోవు రోజుల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ చీఫ్ బండి సంజయ్ లతో కలిసి మోడీని కలిసి రెయాన్ ఫ్యాక్టరిని తెరిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ములుగు జిల్లాగా ప్రకటించిన కేసీఆర్ జిల్లాలో బస్ డిపో లేదు, ములుగు ను మున్సిపాలిటీగా చేయలేదన్నారు. గిరిజన యూనివర్సిటీకి స్థలం కేటాయించలేదని, గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న గిరిజనులకు



తన్ని తరిమి జైలు పాలు చేశారని అన్నారు. పేపర్ లీకేజ్ ద్వారా యువకుల భవిష్యత్తును అంధకారం చేశారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వస్తే దానికి కొమ్ము కాసే ఎంఐఎం ఓల్డ్ సిటీని ఎందుకు అభివృద్ధి చేస్తలేదన్నారు. బిజెపి నాయకత్వంలో ఓల్డ్ సిటీ న్యూ సిటీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తమ పార్టీ రాష్ట్రంలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని, కార్యకర్తలందరూ కష్టపడి గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ చేయాలని రైతులు ఎదురు చూస్తుంటే పంజాబ్ లో రైతులకు కెసిఆర్ చెక్కులు ఇచ్చాడని అన్నారు. బీజేపీ మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్యా రాజు నాయక్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అజ్మీరా కృష్ణవేణి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగర రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, భూక్య జవహర్లాల్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం,



మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ అండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజేషన్ నేషనల్ చైర్మన్ మహ్మద్ మోహినుద్దీన్ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రోడ్డు రెడ్డి కాలనీ లోని అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో అనాథ బాలబాలికలకు మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.భాషా,రాష్ట్ర కార్యని ర్వాహక అధ్యక్షుడు శోభన్ బాబు, రాష్ట్ర కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పరమేష్,ఆర్గనైజర్ మహ్మద్ ఖాదర్పాషా, హనుమకొండ జిల్లా మహిళా కమిటీ సభ్యులు అమరావతి, సమినా తర్ నూన్, భార్గవి, అతిథి ఆశ్రమ నిర్వాహకురాలు డాక్టర్ సుజాత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు వెలుగు ఉగాది జాతీయ అవార్డు అందుకున్న సుభాష్

నవతెలంగాణ-గణపురం

సామాజిక సేవా రంగంలో తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారం అవార్డ్‌ను ఆదివారం ధర్మారావుపేట గ్రామానికి ఆకుల సుభాష్ అందుకున్నాడు. హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ ప్రాంగణంలో సామాజిక సేవ రంగంలో తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారం బ్రహ్మశ్రీ దైవజ్ఞ తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్, వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ చేతుల మీదుగా మహానంది అవార్డు అందుకున్నాడు.



కూలికెళ్లి మిర్చి కోసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు

వారమంతా విధి నిర్వహణలో బిజీగా గడిపే సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆదివారం సెలవు రోజున కైకిలికిపోయి మిరుప తోటలో కూలీలతో కలిసి మిర్చి కోశారు. ములుగు మండలం జగ్గన్నపేట గ్రామ పంచాయితీ పరిధి చిన్నగుంటూరుపల్లి గ్రామానికి చెందిన దేవిరెడ్డి జయలక్ష్మి - వెంకటస్వామిరెడ్డి దంపతుల మిరుప తోటలో కూలీలతో మమేకమై ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 1 గంటలకు వరకు మిర్చి కోశారు. మహిళలతో కలిసి అన్నం తిన్నారు. పని చేసినందుకు గాను 200 రూపాయలకు కూలీగా తీసుకున్నారు. ఆ డబ్బులను ఓ పేద మహిళ కూలీకి తస్లీమా అందించారు. వ్యవసాయ పనులు చేయడం తనకు ఇష్టమని, రైతుల గడపడం గొప్పవరమని తస్లీమా అన్నారు. యువకులు ఖాళీ సమయాల్లో కాలాన్ని వృథా చేయకుండా వ్యవసాయ పనులలో తల్లిదండ్రులకు సహకరించాలని తస్లీమా కోరారు.

తాడిచెర్ల సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల సర్పంచ్ సస్పెన్షన్ , చెక్ పవర్ రద్దు, ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినటు జోరుగా ప్రచారం జరు గుతోంది. గ్రామపంచాయతిలో నిధుల దుర్వినియోగం,జిపి సిబ్బందితో సర్పంచ్ వెట్టి చాకిరి చేయించుకున్నట్లు ఇటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్, ఉపసర్పంచ్‌లపై సస్పెన్షన్ వేటు వేసినట్టు తెలుస్తోంది.ఎంబి రికార్డులు లేకుండా స్ట్రీట్ లైట్స్ 30 రోజుల ప్రణాళికలో పనులు, నీటి సరఫరా పరికరముల కొనుగోలు, సబ్ మెర్సబుల్ మోటార్ల రిపేర్, సేడ్ కాలువ,కల్వర్టు, సిసి రోడ్ల నిర్మాణ బిల్లులు జిఎస్టీ డబ్బులు డ్రా చేయడం, తదితర సొమ్ము దుర్వినియోగం చేసిన ట్లు రూ.14,09057 అభ్యంతరం ఖర్చు, రూ.6,76,586 రికవరికి ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది.



విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం బొల్లం బిక్షపతి అనే మాజీ విఆర్ఓ పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలన్నారు



108 ఈఎంటీ సేవలు అద్భుతం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ - ములుగు

కరోనా సమయంలో 108 ఈఎంటి సేవలు అద్భుతమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. ములుగు జిల్లా ఆసుపత్రిలో 108 ఈఎంటి ఇంటర్నేషనల్ ఈఎంటి డే సెలబ్రేషన్ లో ములుగు జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ములుగు జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న ఈఎంటిలో అందరూ చాలా మందికి ఆపద సమయంలో ఎమర్జెన్సీ సేవలు అందించారన్నారు. కరోనా సమయంలో కూడా భయపడకుండా రోగులందరికీ సేవలు అందించారు అదే విధంగా పనిచేయాలని ఈఎంటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ , 108 అంబులెన్స్ ల యొక్క సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- జడ్పీటిసి గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు పరస్పర స్నేహభావాన్ని పెంపొందించుతాయని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జెడ్పీటిసి సాగర్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో సీసీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లోగో జెండాలను ఆవిష్కరించారు. ఏప్రిల్ 5న చిట్యాల మండల కేంద్రంలోనీ పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో జిల్లా స్థాయిలో నిర్వహించే చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్న కమిటీకి జెడ్పీటీసీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా పరిధిలోని క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తమ నైపుణ్యాన్ని పెంచుకొని గ్రామీణ మండల క్రీడాకారులు జిల్లా రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ కనబార్చలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచి పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కటుకూరి పద్మా నరేందర్ , టోర్నమెంట్ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ లవన్ బాబు, వేల్పుల రాజ్ కుమార్ కటుకూరి రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బోరు ను ప్రారంభించిన జడ్పీటిసి

మండలంలోని ముచినిపర్తి గ్రామంలో బీరన్న టెంపుల్ ఆవరణలో డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.లక్ష విలువ గల బోరును ఆదివారం జెడ్పీటిసి గొర్రె సాగర్ ప్రారంభించారు. సర్పంచ్ నందికొండ కవిత -పాపిరెడ్డి, గ్రామస్తులు దమేర రాజు, ఇంగిలి నరసింగరావు పాల్గొన్నారు.



యోగా ద్వారా మానసికోల్లాసం

- ఎస్సై లక్ష్మారెడ్డి, శ్రీ గురు వ్యవస్థాపకులు శివ కష్ణ

నవతెలంగాణ - ములుగు

యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరు పొందవచ్చునని ఎస్ఐ లక్ష్మారెడ్డి, శ్రీ యోగాలయం వ్యవస్థాపకులు కె శివకష్ణ లు పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో ఉచిత యోగ, ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం శ్రీ గురు వ్యవస్థాపకులు శివకృష్ణ మాట్లాడుతూ ములుగులో ప్రతినెల మొదటి ఆదివారం ఇలాంటి అవగాహన సదస్సులను ఏర్పాటు చేసామని ప్రజలందరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణం చెందిన వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు



గెర్రాయిగూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని నీలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అమ్లెట్ గ్రామం గెర్రాయిగూడెంలో ఆదవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించాఉరు. గ్రామంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో సమావేశమై ఆయన మాట్లాడారు. మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు చేయకూడదని చెప్పడం జరిగింది. మావోయిస్టుల కాలం చెల్లిన విధానాలతో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని వివరించారు. సామాజిక దురాచారాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.



మెపా మండల అధ్యక్షులుగా ఇట్టబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సాంబరాజు

నవతెలంగాణ-వేలేరు

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర వేలేరు మండల అధ్యక్షులుగా వేలేరు గ్రామానికి చెందిన ఇట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టబోయిన సాంబరాజు ముదిరాజ్‌ను నియమిస్తూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, పులి దేవేందర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులను ఆదివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సాంబరాజులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర, జిల్లా , మండల కార్యవర్గానికి గ్రామాల సభ్యులకు కత్తతలు తెలిపారు. ముదిరాజ్ ల సంక్షేమానికి ఎల్లవేళల కృషి చేస్తామని తెలిపారు.

సీపీఐ కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజాసమస్యలపై సీపీఐ పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రావుల సదానందం కార్యకర్తలుకు పిలుపు నిచ్చారు.ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో మహా పాద యాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర జనగామ నుండి నెల్లుట్ల, కుందారం, చీటూరు గ్రామాల్లో మీదిగా పాలకుర్తికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన వీరస్వామి, మాచర్ల కుమార్,బర్ల అంజయ్య యాదగిరి, కే.శీను, పి.మహేందర్, జె.కుమార్, జి.గట్టయ్య, సిహెచ్, రవి, జి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక



3

జనగామ, మహబూబాబాద్, వరంగల్

సోమవారం 03.04.2023



సేవాలాల్ ప్రచార రథాన్ని ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-కొడకండ్ల

గిరిజన ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి ప్రతి గిరిజన తండా తిరుగుతూ సేవాలాల్ తెలియపరుస్తూ చేస్తున్న ప్రచార రథాన్ని స్థానిక సర్పంచ్ ధారావత్ రమాదేవి మోహన్ నాయకులు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఆదివారం మండలంలోని కడగుట్ట తండా గ్రామానికి వచ్చిన సేవాలాల్ ప్రచార రథాన్ని గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సేవాలాల్ మందిర నిర్మాణానికి అవసరమైన చెందాలతో ప్రజలు ప్రచార రథానికి సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ రవి రాథోడ్, గిరిజనులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-గార్ల

మండలంలో నేటి నుండి ఏప్రిల్ 13వ తేది వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించనున్న 10 వ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.స్థానిక రక్షకభట నిలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో 2పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని అదేశించారు.పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే 100 నెంబర్‌కు డయల్ చేయడం, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పదవతరగతి వార్షిక పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సోసైటి అధ్యక్షులు గోరంట్ల యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని సముద్రాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ముదిరాజ్ మహాసభ శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కుడు రమేష్ ముదిరాజ్ ఆర్థిక సహకారంతో ఎగ్జామ్ మెటీరియల్, తదితర వస్తువులను ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, కార్యదర్శి భూర్ల శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో కీలక మలుపు పదవ తరగతి ఉత్తీర్ణతని, భవిష్యత్‌లో ఉన్నత చదువులపైనే, ఉద్యోగాలు అదార పడి ఉంటాయని, తల్లిదండ్రుల, బడిలో ఉపాధ్యా యుల సూచనలతో పట్టుదల, స్వయం కషితో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ రెడ్డి, సొసైటీ ప్రధాన కార్యదర్శి శాగ సురేష్ కుమార్, సభ్యులు శివలింగం, రాజశేఖర్, నాగరాజు, రమేష్, అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్సీలను కలిసిన నెల్లుట్ల సర్పంచ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భగా పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ప్రస్తుత ఏమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. గ్రామాభివృద్ధి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమల్లో వార్డ్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీకళ్లెం పారిజాతం నాగార్జునకొడుకుకు సంబంధించిన సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ ఉపముఖ్యమంత్రిఎమ్మెల్సీకడియం శ్రీహరి ఆదివారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగాలఘనపూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వేముల కష్టారెడ్డి నాయకులు పాల్గొనడం జరిగింది. నియోజకవర్గంలో గౌరవ మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వారి యొక్క చేతుల మీదుగా లింగాల గణపురం మండలం కుందారం గ్రామం చిట్టే సతీష్ కుమార్ సీఎం రిలీఫ్ సీఎం రిలీఫ్ ఫండ్ రూపాయలు 52,000 చెక్కును వారి యొక్క చేతుల మీదుగా అందజేయమైనది .

అంజయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని చిన్నమడూర్ మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ముషిగుంపుల అంజయ్య గుండెపోటుతో మరణించగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరార్శించిన జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాం,పీసీసీ మాజీ కార్యదర్శి కోతి ఉప్పలయ్య,మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, పాలకుర్తి ఎక్స్ ఎంపీపీ యాకసోమయ్య,పిఎసిఎస్ చైర్మన్ కుశ భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గండిపల్లి యాకయ్య, కొండాజి,ధర్మారెడ్డి,మేడ ఎల్లయ్య, మహ్మద్ షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని వనపర్తి గ్రామం సమీపంలోని పివిఆర్ స్కూల్ వద్ద జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం మండలం యశ్వంతపూర్ గ్రామానికి చెందిన బొట్ల నరేష్ ద్విచక్ర వాహనంపై పడి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు బాధితులు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు

భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నవాబుపేట గ్రామానికి చెందిన కత్తుల ఎల్లమ్మ ఆకస్మిత మరణానికి చింతిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి భరోసాగా గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈకార్యక్రమంలో నాయకులు సదానందం ,కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నర్సమ్మ కుటుంబ పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షులు కొండపల్లి లక్ష్మి తల్లి నర్సమ్మ ఇటీవల చనిపోవడంతో ఆదివారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, నియోజవర్గ ఉపాధ్యాయ సంఘం నాయకులు అజ్మీర శంకర్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రాము నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తమిర నిర్మలారెడ్డి, మండల నాయకులు గంగావత్ రవి నాయక్, తగిర సత్తిరెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లిపాక రవి, వీరబాబు, శ్రీనివాసు, బండి యాదగిరి, మధుకర్ రాజు, బద్రు, కాయం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని రెడ్డికుంట తండాకు చెందిన బానోత్ జముకు (48) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య నాయకులతో కలిసి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట తొర్రూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, అంగోత్ సీతారామ్, తొర్రూర్ మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్, ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, బానోత్ సోమన్న, గిరాగాని రవి, దస్రు నాయక్ ఉన్నారు.



సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం











నవతెలంగాణ-జనగామ

ఈ ప్రాంతానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, జనగామ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట కార్యదర్శి బూడిద గోపి, రాష్ట ఉప అధ్యక్షులు బాల్నే వెంకట మల్లయ్య గౌడ్, గౌడ సంఘ హక్కుల పోరాట సమితి ఉప అధ్యక్షులు, మూలా వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘ అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ , మార్క ఉపేందర్, బస్వాగాని మహిందర్, బుషి గంపల సమ్మయ్య, పి, కుమారస్వామి, వివిధ గౌడకుల సంఘాల సభ్యులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూవెనుక బడిన తరగతులకు చెందిన సర్వాయి పాపన్న వీరోచితుడు అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రయోజనం కోసం పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలోతరగతుల అభివృద్ధి అధికారి శ్రీ బి. రవిందర్, ఆర్డివో మధుమోహన్,ఆయా సంఘాల నాయకులు,వడ్లకొండ లక్ష్మి నారాయణ గౌడ్, జిల్లా బిసి వసతి గహ సంక్షేమ అధికారులు, కార్యాలయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

కొడకండ్ల : భూమికోసం విముక్తి కోసం బీసీల అందరినీ ఏకతాటికి తెచ్చి నా పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మధుసూదన్ మార్కెట్ కమిటీ పేరం రాము సర్దార్ సర్వాయి పాపన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ కమిటీ సభ్యులు బీసీలు తదితరులు పాల్గొన్నారు.

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న

స్టేషన్‌ఘన్‌పూర్ : బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నయని వైస్ఎంపిపి, సర్పంచ్ చల్లా ఉమా, సుధీర్ రెడ్డి అన్నారు. పాపన్న 313వ వర్ధంతి ఉత్సవాలను మండలంలోని తాటికొండలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్, థానేధార్‌పల్లి గ్రామాలలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, కల్లు గీతా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రఘురాములు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న విగ్రహానికి ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళ్ళర్పించారు. బహుజనుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ సమకాలికులు, ఆనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్ సానాది సంధ్యరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు రమా, పద్మ, నాగరాజు, రేణుక, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గొప్ప వీరుడు : మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల : సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ని పురస్కరించుకొని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి ఆ తర్వాత, పెద్ద మడూరు, నల్ల కుంట తండా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో, మహిళలతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రిఈ సందర్భంగా గౌడ సోదరుల కోరిక మేరకు కల్లు రుచి చూసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమంత్రి గారి మీద అభిమానంతో గౌడ సోదరులు పోటీ పడి కల్లు పోశారు.పట్టు పట్టిన మంత్రి ఒక పట్టు పట్టాలని అభ్యర్థించడంతో మంత్రి కాదనలేని స్థితిలో ఆ కల్లు తాగి వారి పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.కల్లు రుచి బాగుందని చెప్పి అభినందించారు మంత్రి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నకు పుష్పాంజలి ఘటిస్తున్నాను. సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడు,అతి చిన్న కుటుంబంలో పుట్టి,అతి గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తి. ఆయన కేవలం వ్యక్తి మాత్రమే కాదు శక్తి.నిజాం పాలన పై తిరుగుబాటు చేసి, ఆ పాలన పై యుద్ధం ప్రకటించారు.

కంఠ మహేశ్వర దేవాలయ ప్రారంభం

ఇక కంఠ మహేశ్వర దేవాలయ నిర్మాణానికి సహకరించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. అందరూ సంపాదిస్తారు కానీ, ఖర్చు చేసే గుణం కొంత మందికే ఉంటుంది. అలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీకాంత్ కుటుంబాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలి. గౌడలు పొదుపు చేయాలి. తమంతోటి వారికి సహాయపడాలి. శ్రీకాంత్‌ను చూసి నేర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల ప్రముఖులు, విగ్రహ ప్రతిష్ఠాపన సంఘం బాధ్యులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన గౌడ సోదరులు, పెద్ద మడూరు గ్రామం, నల్ల కుంట తండా ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి : బెల్లయ్య నాయక్

నెల్లికుదురు : బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు గడ్డం యాలాద్రి మాల మహానాడు జాతీయ రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ఆశోదా భాస్కర్ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలను బడుగుల జాతిని ఏకం చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసిన ఆ గరుడ సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు బహుజన ఏకం చేసి బహుజన అభివద్ధి కోసం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీలర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, ఉపాధ్యక్షులు సుధాకర్ ఉపేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కురియాల కష్ణయ్య గౌడ్ వీరగాన్ని మల్లేష్ గౌడ్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ సట్ల యాకయ్య వడ్లకొండ శ్రీరాములు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

పాపన్న జీవితం ఎందరో ఆదర్శం : మంత్రి దయాకర్

తొర్రూరు : సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఎందరికో ఆదర్శమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంత్రి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఎందరికో ఆదర్శం ఆయన మన వాడు కావడం, మన తెలంగాణ బిడ్డ కావడం మన అదష్టం అని తెలిపారు. నాడు సాధారణ కల్లుగీత కార్మికుడైన సర్దార్ సర్వాయి పాపన్న కేవలం 12 మందితో ఒక గుంపును ఏర్పాటు చేసి, నాటి నిజాం రజాకర్లపై తిరుగుబాటు చేసి 12 వేల మంది సైన్యాన్ని తయారుచేసిన యోధుడు సర్వాయి పాపన్న. ప్రభుత్వం అధికారికంగా సర్వాయి పాపన్న జయంతి వర్ధంతులను నిర్వహిస్తున్నారు. హైదరాబాదులో ఐదు ఎకరాల స్థలంలో ఒక భవనం నిర్మిస్తున్నది. అనేక కార్యక్రమాలు చేపడుతూ సర్వాయి పాపన్న పేరును చిరస్థాయిగా నిలిచే విధంగా చర్యలు చేపట్టింది ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గౌడ సంఘ, బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.





నిజాంను ఎదురించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : మార్క శ్రీనివాస్ గౌడ్

తొర్రూర్ రూరల్ : సమాజంలో జరిగే అక్రమాలను ఎదుర్కొని, నిరుపేదల బాసటగా నిలిచిన మహనీయుడు, గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అమ్మాపురం గౌడ కళ్ళు గీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో గౌడ కళ్ళు గీత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల సమర్పించి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న అందరివాడిగా గుర్తిం పబడ్డారని పేర్కొన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించి, కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న తరుణంలో తురుష్క ఆగడాలను సహించలేక గేరిల్లా సైన్యాన్ని సమకూర్చుకొని తురుష్కులపై 1687 నుండి 1724 వరకు తిరుగుబాటు చేసి, దాడులను అరికట్టారన్నారు. పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవలకు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లు గీత కార్మిక సొసైటీ ఉపాధ్యక్షుడు బూరుగు వీరేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల అరవింద్ గౌడ్, డైరెక్టర్లు, గౌడ సంఘం సభ్యులు, నవయుగ యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ పాల్గొన్నారు.

తెలంగాణ దళిత, గిరిజన వ్యతిరేక ప్రభుత్వం బీజేపి : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రతిపక్షాలైన బీజేపి, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాభివద్ధికి అవసరమైన సలహా, సూచనగానీ, రాష్ట్రానికి అనుకూలంగా సహకరించకపోగా, శత్రువుల్లా అభివద్ధిని అడ్డుకునే ప్రయత్నం, తెలంగాణా దళిత, గిరిజన వ్యతిరేక ప్రభుత్వం బీజేపని జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తోందని మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలోని సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో, రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు, జిల్లా రూరల్ అధ్యక్షుడు బెలిదే వెంకన్న అధ్యక్షతన నియోజక వర్గ 7మండలాల పరిధిలో సీఎం సహాయనిధి ద్వారా 36మంది లబ్దిదారులకు 14లక్షల ఆర్థిక సాయం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ దేశంలో అనేక రంగాలల్లో అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలోని తెలంగాణాలో ప్రతిపక్షాల వైఖరి వల్ల ఆశించిన పేరు పొందలేకపోతున్నామని ఏద్దేవా చేశారు. రాష్ట్ర అభివద్ధిని జీర్ణించుకోలేని కాంగ్రెస్, ఓవైపు కేంద్ర బీజేపి విభజన హామీలను నెరవేర్చకుండా, విషం చిమ్ముతున్నారని విమర్శించారు. బిజేపి సంజయ్, కాంగ్రెస్ రేవంత్ సంస్కారం,సభ్యత మరచి, వ్యక్తిగత విమర్శలు, కుటుంబ సభ్యులపై మాట్లాడటం సరైంది కాదని, రాజకీయ, ప్రజాస్వామ్య విలువలకు మంచిది కాదని, తెలంగాణ సంస్కృతి కూడా కాదన్నారు. దేశంలో మీపార్టీల పాలిత రాష్ట్రాల్లో సీఎం కేసీఆర్ పాలనలో అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తే, తాము స్వీకరిస్తామని అన్నారు. అనునిత్యం విమర్శలతో, రాజకీయకక్షతో, అధికారమే పరమావధిగా మాట్లాడే తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ పాలన ఏర్పాటు అనంతరం వ్యవసాయాన్ని పండగ చేసి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. 2014లో ఎన్నికల హామీ మేరకు, లక్ష లోపు రుణాలు కలిగిన 35లక్షల 30వేల మంది రైతులకు 16వేల కోట్లు, 2018లో రెండోసారి 5లక్షల మంది రైతులకు రూ. 4వందల కోట్లు ఖర్చు చేశామని, రానున్న 3,4 మాసాల్లో ఋణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం లేనివిధంగా 65లక్షల రైతులకు 65కోట్ల పెట్టుబడి సాయం, లక్ష కుటుంబాలకు 5లక్షల చొప్పున 5వేల కోట్ల రైతు భీమా, గణనీయ సాగు విస్తీర్ణం, పంట ఉత్పత్తి పెరిగిందని, జిల్లాను ఉదహరించారు. పండిన పంట నేరుగా కొనుగోలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్, నియోజకవర్గంలో 2కోట్ల వ్యయపు బంజారా భవన్, దళిత బంధు లక్షా 30వేల సాయం, అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్టికల్ 3 ద్వారా స్వరాష్ట్రం, నూతన సెక్రటేరియట్‌కు డా. బీఆర్ అంబేద్కర్ పేరుతో పాటుగా, 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు నిర్ణయానికి, నియోజక వర్గ ప్రజల తరపు కతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో పార్టీ బలపరచి, అభివద్ధి సంక్షేమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ దళిత గిరిజన వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ, సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మారుజోడు రాంబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు స్వామి నాయక్, రాజేష్ నాయక్, నీల గట్టయ్య జగన్, సర్పంచులు, చిట్ల స్వరూప, ఉపేందర్ రెడ్డి, కోతి రేణుకా రాములు, లోడెం రజిత, రవీందర్, అనితబాబు, మల్లయ్య, ఎంపిటిసీలు బూర్ల లతా శంకర్, గన్ను నర్సింహులు, రజాక్ యాదవ్, వెంకటస్వామి, దేవేందర్, కడియం యువసేన నాయకులు ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, హఫీజ్, పొన్న రాజేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏడాది.. అంతా కష్టపడదాం

విభేదాలు వీడి పార్టీ గెలుపునకు ఏకమవ్వాలి :

మంత్రులు దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్

సదా మీ సేవలోనే - ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపీ కవిత

నవతెలంగాణ-మరిపెడ

పోరాడి తెచ్చుకున్న తెలంగాణకు కార్యకర్తలే పునాదులు, వారి కృషి, వారి ఉద్యమ పోరాటాలు కేసీఆర్ మొక్కవోని దీక్ష వెరసి తెలంగాణ సిద్ధించింది. మన పాలన మన చెంతకు చేరింది.తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ దేశానికే అన్నం పెట్టె స్థాయికి ఎదిగింది. దీనికంతటికి కార్యకర్తల కృషి, పట్టుదలే కారణం అందుకే బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధ్యక్షతన జరిగిన మరిపెడమండల స్థాయి ఆత్మీయ సమ్మెళనానికి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావులతో కలిసి ముఖ్య అతిథితులుగా హాజరైయ్యారు. తొలుత మానుకోట జిల్లా ఆత్మీయ సమ్మెళనాల ఇన్చార్జ్ పురాణం సతీష్ కేసీఆర్ కార్యకర్తలకు పంపిన ఆత్మీయ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ రెడ్యానాయక్ అంటే కార్యకర్తలు, కార్యకర్తలు అంటే రెడ్యానాయక్.. అలా ఉన్నాను కాబట్టే ఆరు సార్లు ఒకే నియోజకవర్గం నుంచి గెలుపొందానన్నారు. కార్యకర్తల ఎనలేని కషి, క్రమశిక్షణ వల్లే రెడ్యానాయక్కు ఇన్నేళ్ల ప్రజా సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. తన పని తనాన్ని మెచ్చి జనరల్ స్థానమైన, రిజర్వేషన్ స్థానమైన ప్రజలు గెలిపిస్తున్నారని, మారుమూల తండాలో సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన తాను కార్యకర్తల నిరంత శ్రమ, ప్రజల దీవెనలతోనే ఆరుసార్లు గెలిచానన్నారు. అందుచేతనే ఎన్నేళ్లయినా తన ప్రజల కోసం నియోజవకర్గంలోనే ఉన్నానని, ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకుంటూ ఏ సమయమైనా 24గంటల్లో ఏ సమయమైనా స్పందిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నానన్నారు. ఇన్నేళ్ల తన రాజకీయ జీవితంలో బీఆర్ఎస్ పార్టీ లాంటి పార్టీని చూడలేదన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేళ్లే అయినా నేడు దేశాన్ని సాదుతున్న రాష్టాల జాబితాలో నాలుగో స్థానంలో నిలవటం కేసీఆర్ పనితనానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు సంక్షేమం, గ్రామాలకి అభివద్ధి, నిరుద్యోగులకు ఐటీ కారిడార్, స్వయం ఉపాదిపొందే వారికి రుణాలు, పారిశ్రామిక కంపెనిల పెట్టుబడులు ఇలా తొమ్మిదేళ్లలో తెలంగాణను అబ్బుర పరిచే స్థాయికి, ప్రధానంగా రైతాంగాన్ని రాజును చేసిన ఘనత కేసీఆర్ది అన్నారు. అందుకే మరోమారు బీఆర్ ఎస్ గెలిచేలా ప్రతి కార్యకర్త కషి చేయాలని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమాలు వివరించాలని సూచించారు.



మా మధ్య వస్తే నలిగి పోతారు : మంత్రి సత్యవతి రాథోడ్

మధ్య ఎలాంటి పంచాయతీ లేదు.. మా మధ్య ఎలాంటి వర్గాలు, విభేదాలు, పంచాయతీలు లేవని.. మేమంతా కలిసి పనిచేశుతున్నామని, మా మధ్యకు ఎవరైనా వస్తె నలిగిపోతారని, మంత్రి సత్యవతి రాథోడ్ విర్శకులకు ఘాటైన జవాబిచ్చారు. మరిపెడ ఆత్మీయ సమ్మెళనానికి ముఖ్యఅతిథిగాహజరైన ఆమె తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చారని, గిరిజన మంత్రిగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో తన భాగస్వామ్యం ఉండడం నిజంగా తన అదష్టంగా భావిస్తున్నన్నారు. 75 ఏళ్లుగా పాలించిన పాలకులు ఏనాడు 24 గంటలు విద్యుత్ ఇవ్వలేదని, మంచినీటి సమస్య తీర్చలేదని, ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద రూ.1లక్ష ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వాదే అన్నారు. అమావాస్యకు పౌర్ణమికి ఒకసారి వచ్చే నాయకులు వస్తారు పోతారు..కాబట్టి ప్రజలు గుర్తించి పార్టీ కోసం పనిచేయాలన్నారు. మారు మూల ఏజన్సీ గ్రామాలకు రోడ్లను ఇచ్చి ఆ ప్రాంత ప్రజల చైతన్యం కోరుకున్న పార్టీ మనదన్నారు. ఆడపిల్లల గురు కులాలు ఎక్కువ మన జిల్లాకు కేటాయించారన్నారు. డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానాయక్ గెలుపుకోసం అంతాఒక్కటిగా కృషి చేద్దామన్నారు.

పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం : ఎంపీ మాలోత్ కవిత

పార్టీకి కీలకమైన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి ఆర్థికాభివద్ధికి అన్ని విధాల అదిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఒక పూట పస్తులు ఉండైనా కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత తమపై ఉందన్నారు. ఆపద వస్తే తనకి ఒక్క కాల్ చేస్తే స్పందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామ సహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావు జడ్పీ చైర్పర్సన్ బిందు ,మరిపెడ మండల ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సింధూర కుమారి రవి నాయక్ ,జెడ్పిటిసి శారదా రవీందర్ నాయక్, డోర్నకల్ యువనేత డి ఎస్ రవిచంద్ర , మరియు నియోజకవర్గస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అదన కట్నం కోసం వేధిస్తున్న కుటుంబం పై కేసు నమోదు చేసిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన భూక్య హనుమ అనే వ్యక్తి రఘునాధపాలేం మండలం పంగిడి గ్రామానికి చెందిన అరుణను ఏడు సంవత్సరాల క్రితం సాంప్రదాయ బద్దంగా వివాహం చేసుకోగా వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. గత కొంత కాలంగా అరుణను అదనంగా మరో 5 లక్షల రూపాయలు కట్నం తేవాలని భర్త హనుమ, అత్త,మామలు, కుటుంబ సభ్యులు శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని భాధిత మహిళ భూక్య అరుణ పోలీసుస్టేషనులో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

నవతెలంగాణ- దంతాలపల్లి



అకాల వర్షంతో ఇంటి ముందు ఉన్న 11 కె.వి వైరు ఇంటి ముందు చెట్టుకి అనుకోవడంతో చెట్టుకు ఉన్న దండేముకి విద్యుత్ సరఫఆయి ఉంది. దీని గమ నించని కారు పోతుల వరుణ్ సందేశ్ (14)కు ప్రమాదవశాత్తు దండెం తీగ తగల డంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కుమ్మ రకుంట్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు తొర్రూర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో ఇంటి వద్ద ఉన్నాడు ఇంటి ముందు ఉన్న దండం వైరు ముట్టుకునేసరికి కరెంట్ షాక్ తగిలింది. కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయా మృతి చెందాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నట్లు చెప్పారు.

పిఎంఏవై కి రావూరు జీపీ ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజనకులో బాగంగా మండలంలోని రావూ రు గ్రామపంచాయతీ ఎంపిక కావటం పట్ల స్థానిక సర్పంచ్ బండి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో బాగంగానే జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని స్రదించినట్లు ఆయన చెప్పారు.అలాగే గ్రామా న్ని మరింత అభివృద్ధి చేయడం కోసం తనవంతుగా కషి చేస్తానని సంతోష్ కుమార్ తెలిపారు.

గ్రామ గ్రామాన బేబక్క సంతాప సభలు జరపాలి

నవతెలంగాణ-కొత్తగూడ




ఏజెన్సీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం విప్లవ పంథాలో అలుపెరుగని పోరాటం చేసిన విప్లవ కమ్యూనిస్టు యోధురాలు బేబక్క సంతాప సభలను ఏప్రిల్ 10 వరకు గ్రామ గ్రామాన జరపాలని అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో నిమ్మగడ్డ సరోజన బేబక్క సంతాప సభల గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బేబక్క చనిపోయేంతవరకు నిరుపేద ప్రజల కోసం, మహిళల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు.బేబక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో ప్రజలంతా ఐక్యమై ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు, అయిలబోయిన నరేష్, చీర బోయిన చేరాలు, కాసర్ల సదయ్య, లింగస్వామి, కృష్ణ, రాంరెడ్డి, స్వప్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెడ్పీటీసీ రాములు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు అన్నారు. గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన మోటాపోతుల రజితకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా 18,500 వేల చెక్కుని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల్లోకి తీసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి పంతులు, ఏఎంసి డైరెక్టర్ పి.ఏకాంతం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, గ్రామాధ్యక్షులు బూర యాకయ్య, మునుకుంట్ల బాబు, జనార్ధన్ రెడ్డి, భాష్మియా, మైబెల్లి, అశోక్, వీరగాని రవి, చీమల బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



నవతెలంగాణ-గార్ల

మండలంలో నేటి నుండి ఏప్రిల్ 13వ తేది వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించనున్న 10 వ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.స్థానిక రక్షకభట నిలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో 2 పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని అదేశించారు.పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే 100 నెంబర్ కు డయల్ చేయడం, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

హత్య చేసి... యాక్సిడెంట్‌గా చిత్రీకరణ...

శ్రీను మతికి అక్రమ సంబంధమే కారణమంటు ఆరోపణలు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ శివారు ముంజాలకుంట సమీపంలో ఈ నెల 31న జరిగిన రోడ్ యాక్సిడెంట్లో ధరావత్ శ్రీను (32) అనే వ్యక్తి మతి చెందిన సంఘటన విధితమే. శ్రీను ను ట్రాక్టర్ డ్రైవర్, మరో వ్యక్తి కలిసి తప్ప తాగించి హత్య చేశారని దానిని రోడ్ యాక్సిడెంట్లో చనిపోయినట్లు చిత్రీకరించినట్లు ఆరోపణలవస్తున్నాయి. శ్రీను కుటుంబ సభ్యులతో సదరు ఇద్దరు వ్యక్తులు కొద్ది రోజులుగా అక్రమ సంబంధం పెట్టుకొని శ్రీనును ఇబ్బంది పెడుతున్నట్లు తండాలో చర్చించుకుంటున్నారు. అయితే రోడ్ యాక్సిడెంట్ లో మతి చెందితే ఒక తలకే గాయాలు అవుతాయా అని, మిగతా ఎక్కడ గాయాలు కాకపోవడంతో శ్రీను మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు సైతం శ్రీను మతి పై ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, అర్ధరాత్రి 3 గంటల వరకు చర్చలు జరిపి కేసును తారు మారు చేసి యాక్సిడెంట్‌గా నమోదు చేసేందుకు మొగ్గు చూపడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శ్రీను యాక్సిడెంట్ కు గురి చేసిన ట్రాక్టర్ యజమాని మొదటగా నాకేమీ సంబంధం లేదని, తర్వాత ఒక లక్ష రూపాయలు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు .అయితే పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో యాక్సిడెంట్‌గా నమోదు చేయడం కేసును తప్పుదోవ పట్టించేందుకేనని స్థానికులు తండావాసులు ఆరోపిస్తున్నారు. శ్రీను కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ కేసును తారుమారు చేస్తున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై డి. దేవేందర్‌ను వివరణ కోరగా ప్రస్తుతం విచారణ నిర్వహిస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత దాని ఆధారంగా కేసు ఉంటుందని తెలిపారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ సిజ్

నవతెలంగాణ-ఖానాపురం

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్‌ని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపారు. వివరాల ప్రకారం మండల కేంద్రంలోని అశోక్ నగర్ గ్రామంలోని సైనిక్ స్కూల్ దగ్గర అక్రమంగా మట్టి తరలిస్తున్న కుంట రవీందర్ ట్రాక్టర్ ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వాసులను హెచ్చరించారు. వాహనదారులు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనదారులు రక్షణ నిమిత్తం హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు. భారీ వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు వేసి ఉండాలని, ద్విచక్ర వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకుని నెంబర్లు కలిగి ఉండాలని, వాహనాలపై తప్పుడు నెంబర్లు ముద్రిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవం : వైద్యాధికారి ప్రవీణ్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవాలు జరుగుతాయని ఉగ్గంపల్లి పీహెచ్సీ వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన స్రవంతి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చారు. వైద్య సిబ్బంది అప్రమత్తమై సుఖ ప్రసవం చేయగా మూడు కేజీల బరువుతో ఆడబిడ్డకు జన్మించింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం కేసీఆర్ కిట్టు అందజేశారు. స్టాఫ్ నర్స్ మాధవి, ఏఎన్ఎం నర్సు భాయి, ఆశా జ్యోతి, కల్పన ఉన్నారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ-పెద్దవంగర

పదోతరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుంచిప్రారంభం కానున్నాయి. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 నుంచి, మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. మండల వ్యాప్తంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలు 5, కేజీబీవీ పాఠశాల 1, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల 1 ఉన్నాయి. కాగా వడ్డెకొత్తపల్లి 06, పెద్దవంగర 50, చిట్యాల 28, బొమ్మకల్ 10, అవుతాపురం 33, మంది విద్యార్థులతో పాటుగా, కేజీబీవీ 36, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల 77, మొత్తం 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కాగా వీరిలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు తొర్రూరు డివిజన్ కేంద్రంలో పరీక్షలు హాజరు కానున్నారు. పెద్దవంగర పరీక్ష కేంద్రంలో 163 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు. ఈనెల 11న పదో తరగతి పరీక్షలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి గుగులోత్ రాము మాట్లాడుతూ.. పది పరీక్షలకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు పగడ్బందీగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఐదు నిమిషాలు ఆలస్యమైతే పరీక్ష కేంద్రానికి విద్యార్థులను అనుమతించమని పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి, 9 మంది ఇన్విజిలేటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు.

బలగం సినిమా చూసిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర థియేటర్ అవరణలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బలగం సినిమా చూశారు. తొర్రూరు మండలం అమ్మాపురంకు చెందిన గట్టు నవీన్ కుమార్ దర్శకత్వంలో నిర్మితమైన శరపంజరం సినిమా యూనిట్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని కలిసింది. ఈ సందర్భంగా ఈనెల ఆరవ తేదీన హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రత్యేకంగా మంత్రి ఎర్రబెల్లి కోసమే వేస్తున్న ప్రివ్యూ షోని చూడటానికి రావలసిందిగా ఆహ్వానించింది. శరపంజరం సినిమా ప్రపంచంలోనే మొదటి జీరో బడ్జెట్ సినిమా. ప్రముఖ కథా రచయిత విజయేంద్ర ప్రసాద్, చంద్ర బోస్, వేణు ఉడుగుల, ఆర్పి పట్నాయక్ లు మొదటి పాటని విడుదల చేశారు. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ సినిమాలో జబర్దస్త్ వెంకీ, జీవన్, రాజమౌళి, భాష వంటి వారు నటించారు. నవీన్ కుమార్ గట్టు హీరో నటించారు. ఎం.వి.కె మల్లిక్ సంగీత దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సినిమా యూనిట్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరోజు ప్రివ్యూకి తప్పకుండా హాజరైతం అని చెప్పారు. సినిమా విజయవంతంగా విడుదలై నడవాలని ఆకాంక్షించారు.

కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్గేట్, ట్యాబ్లెట్ల గ్యాస్ కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను నిరసిస్తూ మండలంలోని బొడ్లడ స్టేజి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అఖిలభారత రైతు కూలీ సంఘం అధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అఖిల భారత రైతు కూలి సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఊడుగల లింగన్న మాట్లాడుతూ. కేంద్రం అంతులేని ధరలు పెంచేస్తుంది బతకడానికి బుక్కెడు బువ్వ దొరకని దేశంలో 19.40 కోట్ల మంది ఉన్నట్టుగా ప్రపంచ ఆహార సంఘం ప్రకటించింది. రోగం వస్తే మందుల కొనలేని కొందామంటే నిన్నటి ధర కంటే15 శాతం పెరిగింది అన్ని రకాల మందులు పెరిగిన ధరలు 12,250 కోట్ల ధరలకు పెరిగాయి. నిత్యావసరన్నిటికి 20శాతం ధరలు పెరిగి చెప్పులు సైకిళ్లు, పిల్లల ఆడుకునే బొమ్మలతో సహా అన్నిటికి ధరలు విపరీతంగా పెరిగాయి బంగారం ధర ఆకాశాన్ని అంటాయి. 1991 లో ఒక క్వింటా పత్తి విలువకు ఒక తులం బంగారం వచ్చేది. నేడు 60వేలు దాటింది పెట్రోలు ముడి సరుకు లీటర్ కు110 రూపాయల నుండి70 రూపాయలకు తగ్గింది అయినా పెట్రోలు ధర లీటర్‌కు 110 రూపాయలు కు వసూలు చేస్తున్నారు మరియు బస్ రవాణా చార్జీలు 5 రూపాయలకు పెంచారు, కరెంట్ చార్జీల పేరుతో యూనిట్కు 30 శాతానికి పెంచి అదన భారాన్ని మోపుతున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు చిరయాకయ్య ,అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ కార్యదర్శి జాటోత్ బిక్షపతి ,పి వై ఎల్ ఎస్ నాయకుడు ఎస్ కే సహజం ఏఐఎంఎస్ మండల నాయకులు సోమన్న ,పిడిఎస్ నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజ్ ఘటన పై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో టిఎస్ పిఎస్సి గ్రూప్-1తో పాటు ఇతర పరీక్షల పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఇంటి కొక ఉద్యోగం వస్తోందన్న ఆశతో ఎందరో నిరుద్యోగులు ప్రాణాదాణాలు చేసి తెలంగాణ సాధించుకుంటే పాలకుల అసమర్థత వలన అధికారుల నిర్లక్ష్యంతో పరీక్ష పేపర్‌లు లీక్ అయ్యాయని అన్నారు. ఈ సమావేశంలో చిట్లపల్లి శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి లేత ఆకుల కాంతారావు, మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే పల్లెలు అభివృద్ధి

- చివరి ఆయకట్టు వరకు రైతుల పొలాలకు నీరు
- గత పాలకులు చేయలేని అభివృద్ధి చేసి చూపాం
- త్వరలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తాం
- సొంత స్థలాలు ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు
- ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటాం



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కేసీఆర్ ప్రత్యేక కృషితో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి వచ్చి పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగి, గ్రామాలలో అభివృద్ధిని కనుల ముందు చూస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామ పరిధిలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యకర్తల మొదటి దశ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఏ రాజకీయ నాయకుడు చేయని అభివృద్ధి ఈ ఐదేళ్ల కాలంలో చేసి చూపించానని,పాకాల సరస్సుకు గోదారమ్మ నీళ్లను తరలించి రైతు కష్టాన్ని తీర్చినందుకు నా జన్మధన్యమైంది అని అన్నారు. గతంలో పాకాల ఆయకట్టు రైతులు రెండు పంటలకు సరిపోను నీరందట ఎన్నో కష్టాలు పడ్డారని, రైతుల కష్టం తెలిసిన రైతు బిడ్డగా పాకాల సరస్సులోకి గోదారమ్మ జనాలు తరలించి చివరి ఆయకట్టు వరకు పంట పొలాలకు నీరు అందించి రైతుల కళ్ళలో సంతోషం చూస్తున్నానని అన్నారు. అభివృద్ధి అంటే అడ్డు పుల్లలు వేయడం కాదని, అభివృద్ధి కోసము త్యాగం చేయాలని అన్నారు. పదవి అంటే రాజకీయం కాదని ప్రజల కోసం పనిచేయాలని పదవిని ఒక బాధ్యతలాగా స్వీకరించాలని అన్నారు. ప్రజల కోసం ప్రజల బాగు కోసం ఎంతో కష్టపడి పని చేశానని కష్టంలో ఉన్న ప్రతి ఒక్క బిడ్డకు అండగా ఉన్నానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సొంత జాగా ఉన్న ప్రతి కుటుంబానికి పథకం అమలు చేస్తామని తెలిపారు. పోడు భూముల హక్కుల కోసము దరఖాస్తులు చేసుకున్న ప్రతి రైతుకు త్వరలోనే హక్కు పత్రాలు అందజేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గత నెలలో కురిసిన వడగండ్ల వానకు సుమారు మండలంలో ఎనిమిది వేల పైచిలుకు ఎకరాల పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారని అన్నారు. పంట నష్టానికి సంబంధించి అధికారులు పూర్తిగా సర్వే చేస్తున్నారని, రైతులు అధైర్యపడవద్దని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే బాధ్యత నాపై ఉందని తెలిపారు. మండలంలో తండాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని, ప్రతి తండాలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు,లింకేజ్ రోడ్లతో కళకళలాడుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ఉండే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో అందాయని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు.పార్టీ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుందని, పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలాంటివారని, వారు దఢంగా ఉండి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ విధివిధానాలను అనుసరించి నడవాలని కోరారు. పార్టీ అభివద్ధికి కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఒక రైతు కుటుంబం నుండి, సాధారణ ప్రజల నుండి వచ్చిన నాయకుడని, ప్రజల యొక్క కష్టం విలువ తెలిసిన వాడనని, ప్రజలతో ఉండేవాడిని అని మరోసారి నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, ఎంపిటిసి బోడుపూలు భారతి, షేక్ యాకుబి మౌలానా, సర్పంచులు రమేష్, వెంకన్న, భూక్య పద్మా వెంకన్న భూసరమా అశోక్, బాలకిషన్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పట్టా పాసు పుస్తకాలు జారీ చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మంత్రి ఎర్రబెల్లి కి వినతి పత్రం అందజేసిన టి. సోమారం రైతులు రైతులకు తెలంగాణ పట్టా పాసు పుస్తకాలు జారీ చేయాలి అని ఆదివారం రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు మండలం లోని టి.సోమారం గ్రామానికి చెందిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి స్వగహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు విషయాలను మంత్రి ఎర్రబెల్లి దష్టికి తీసుకువెళ్లారు. సోమవారం గ్రామ రెవెన్యూ పరిధిలోని అవాక్కు భూములకు తెలంగాణ పాసుబుక్కులు జారీ చేయాలి అని కోరారు. మా గ్రామంలో దాదాపు 50 సంవత్సరముల క్రితము దాదాపు 80 ఎకరాల భూమిని స్థానికంగా ఉన్న కుటుంబాల నుండి పట్టాగలిగిన భూములను కొనుగోలు చేసి ఉన్నామని తెలిపారు. ఇట్టి భూములను కొనుగోలు చేసిన అనంతరం మా పేరున కూడా పట్టాలు చేసుకుని ఉన్నామన్నారు. అలాగే ఇట్టి పాసు బుక్కులను బ్యాంకులలో పెట్టి అప్పులు కూడా తెచ్చుకొని వ్యవసాయాన్ని చేసుకుంటున్నామని మంత్రి దష్టికి తీసుకువెళ్లారు.అలాగే 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పాస్ బుక్కులను జారీ చేయడం జరిగిందని, మా పరిధిలో ఉన్న పట్టాగలిగిన భూములను తెలంగాణ పాసు బుక్కులు మంజూరు చేయాలని అప్పటి తహసిల్దార్ ఎస్కే మహబూబ్ అలీని కోరినట్లు మంత్రి ఎర్రబెల్లి కి చెప్పారు. స్థానిక తహసిల్దారు మా భూములు అవాక్కు పరిధిలో ఉన్నాయని, ఇట్టి భూముల గురించి స్థానిక తహసిల్దార్ సూచన మేరకు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నామని కూడా తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు మొత్తము అవాక్కు సర్వేనెంబర్లలో ఎంజాయ్మెంట్ సర్వే కూడా చేసినామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఈ ఎంజాయ్మెంట్ సర్వే రిపోర్ట్ లతో సీసీఎల్ఏ హైదరాబాద్ వారికి కూడా మాకున్న ఇబ్బందులను దష్టి కి తీసుకెళ్లినట్లు చెప్పారు. గతంలో కూడా ఇట్టి విషయాన్ని మీ దష్టికి తీసుకు వచ్చామన్నారు. మేము స్థానిక ప్రతినిధులను, జిల్లా ఉన్నత అధికారులను, రాష్ట్ర అధికారులను కలిసి మా బాధలను విన్నవించుకున్నట్లు మంత్రికి తెలిపారు. మాకు తెలంగాణ పట్టా పాసుబుక్ లు జారీ చేయడం లేదు.

విచిత్రం ఏమిటంటే ఈ అవాక్కు భూములలో ఉన్న వాటిలో కొంతమందికి తెలంగాణ పాసు పుస్తకాలు కూడా జారీ చేసి ఉన్నారు. ఖాస్తులో ఉన్న మాకు ఆపద కాలంలో, అమ్మాయిల పెళ్లిళ్లు చేయాలన్న, ఏ ఇతర ఆపద వచ్చిన మా పంట భూములు అమ్ముకోవాలంటే తెలంగాణ పాస్ బుక్కులు లేనందున అమ్ముకోలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించే రైతుబంధు గానీ రైతు బీమా గాని మాకు అందడం లేదన్నారు. ఇప్పటికైనా మీరు మాకు తెలంగాణ పట్టా పాస్ పుస్తకాలు జారీ చేయుటకు ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లి మాకు న్యాయం చేయాలని సోమారం గ్రామ రైతులు, నాయకులు కోరారు.

అఖిల భారత 7 వమహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోఈనెల 16 నుంచి 18 వరకు జరిగే ఐఎఫ్‌టీయూ అఖిల భారత 7వ మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులను కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో పర్వత కోటేష్ అధ్యక్షతనఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభలలో దేశ వ్యాపితంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ముఖ్యంగా,కార్మికులకు ఉరితాళ్లుగా మారిన 4 లేబర్ కోడ్ లపై,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసే కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై,అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విస్తతంగా చర్చించి భవిషత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. అంబానీ,అదానీ లాంటి బడా కార్పోరేట్ సంస్థల అధిపతులు,దేశ సంపదను లూటీ చేయడానికి మోడీ విధానాలు ఉపయోగపడుతున్నాయని అన్నారు. బీ జే పీ మోడీ, ప్రజలు చెమటోడ్చి పోగుచేసిన,సాదించిపెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, అమ్మివేయడం తో దేశ ప్రజల అస్తిత్వాన్ని కోల్పోవడమే కాకుండా,దేశ ప్రతిష్ట అప్రతిష్ట పాలు కావడానికి మోడీ కారణమవుతున్నాడన అన్నారు.

రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టిన మోడీ,ఈ 8 సంవత్సరాల కాలంలో ప్రజా,దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ తన పాలన కొనసాగకుండా కేవలం ప్రజలను దోపిడీ చేసే విధానాలను వేగవంతం చేసిందని, ప్రజలకు పాట్లు.. కారోరేట్లకు ప్రయోజనాలు చేకూర్చే విధానాలేనని, అందులో భాగమే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చి, కార్మిక వర్గాన్ని యాజమాన్యాల ముందు బానిసలు చేయడం బీజేపీ మోడీ ప్రభుత్వ ఎజెండా అని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం తెలంగాణ స్వప్నాలను నిరాశ పరిచిందని, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలం చెందిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద ఎత్తున కార్మికులు పోరాడాలని జనార్ధన్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హలవత్ లింగ్య,ఉపాధ్యక్షులు ఎం.డీ.జబ్బార్,తెలబోయిన లక్ష్మయ్య, పిన్నోజు చంద్రమౌళి, బానోతు లచ్చిరాం, తెల బోయిన కష్ణ, మాచర్ల వెంకన్న, సజ్జనపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పది పరీక్షలు షురూ

నవతెలంగాణ-తొర్రూరు

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈనెల మూడు నుండి 13వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. తొర్రూరు, పెద్ద వంగర మండలాల్లో 14 రెగ్యులర్, రెండు ప్రైవేటు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 1229 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తారు. పరీక్షలకు సంబంధించి 77 మంది ఇన్విజిలేటర్స్ ను,. మూడు బందాల స్క్వాడ్, ఒక చీఫ్ సూపర్డెంట్ నియమించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి విద్యుత్ మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలను కల్పించారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది విద్యార్థులను పరీక్ష హాల్లోకి గంట ముందు నుంచి అనుమతిస్తారు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ఫోన్లను అనుమతించరు. మాస్ కాపీయింగ్ అరికట్టేందుకు పలు కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్ లో గూడ్స్ ఆటో చెట్టుకు ఢీకొట్టన ఘటనలో గాయపడిన డ్రైవర్ వెంకటేశ్వర్లు చికిత్స పొందుతూ ఆదివారం మతి చెందినట్లు ఎస్సై గుండాటి సతీష్ తెలిపారు. శనివారం రాత్రి డ్రైవర్ ఆటోలో ఇరుక్కపోగా సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ సతీష్ దగ్గర్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మతి చెందాడు. మతుడు సూర్యాపేట జిల్లా మిర్యాల గ్రామం తోట వెంకటేశ్వర్లు గా గుర్తించారు. మతునికి భార్య రంజిత, 9 నెలల బాబు ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సతీష్ తెలిపారు.

ప్రద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-దంతాలపల్లి

శ్రీ చైతన్య పద్మశాలి సంఘం దంతాలపల్లి గ్రామ కమిటీఆదివారం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా అంకం సతీష్ ఉపాధ్యక్షులుగా పిండం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా బత్తినిశ్రీనివాస్ కార్యార్శిక పెండెం రమేష్ గౌరవాధ్యక్షులుగా గీజర్ల సోమయ్య,లు ఎన్నికయ్యారు వీరు పద్మశాలి ఐకమత్యానికి ప్రత్యేకగా సంఘం బలోపేతానికి మార్కండేయని ఆశీస్సులతో సంఘం అభివద్ధి కి కషి చేస్తారు. వారి ఎన్నికలకు సహకరించిన వారికి కతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీ సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహబబాబాద్‌లో స్వయం ఉపాధి కోసం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఏసీ పి సాదుల సారంగపాణి కార్యదర్శి సాదుల ప్రకాష్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ కార్యాలయంలో శ్రీ సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లాలోని ఆర్థికముగా వెనుకబడిన ఎనిమిది మంది మహిళలకు స్వయం ఉపాధికోసం కుట్టు మిషన్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సాదుల సారంగపాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగిన వ్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాదుల ప్రకాష్ మాట్లాడుతూ ఇంట్లోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి , స్వీయ-స్థిరమైన ఆర్థిక భవిష్యత్తును సష్టించడానికి మహిళలలో విశ్వాసం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. మహిళలు తమ సొంత జీవనోపాధిని పొందేందుకు సహాయపడాలనే ఉద్దేశంతో ఎనిమది మంది మహిళలకుశ్రీసాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్ పంపిణి చేసామని అన్నారు. కార్యక్రమంలో శ్రీ సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సలహాదారు, కేంద్ర ప్రభుత్వ సహాన్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి సాదుల మనోజ్, సాదుల ఉపేందర్, పుట్టా శంకరయ్య, ట్రస్టు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మరిపెడ

కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న జరిగే ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రైతు వ్యవసాయ కార్మిక సిఐటియు మూడు సంఘాల ఆధ్వర్యంలో మరిపెడ మండలం నుండి ఆయన మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా దేశంలో అవలంబిస్తున్న కార్పొరేట్ కు మతోన్మాద అనుకూల విధానాలు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని లక్షలాది మందితో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల నాయకులు తాటికొండ అనంత చారి దొంతు సోమన్న కందుల సువాసిని గూగుల్ బదులు కుమార్ వీరన్న వెంకన్న గూగులు మంగ్యా బాలు శీను రమేషు మందిలాల్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పస్తం సాంబ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతిఒక్కరూ సమాజంలో సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు పిలుపునిచ్చారు. పస్తం సాంబ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ గురిజన సంక్షేమ హాస్టల్ లో వీరనరసింహ సేవ సంఘం స్వచ్ఛంద సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి, రిపోర్టర్ పస్తం సాంబ విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం పస్తం సాంబ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్, రవి, కారంపూడి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి శ్రీశైలం, చిన్న గూడూరు మండల అధ్యక్షుడు నరేందర్, మండల జనరల్ సెక్రెటరీ గుర్రం నరేష్, ముదిరాజు మండల యువసేన నాయకుడు యాకన్న, కంజర్ల,గండి నాగరాజు, బోడపుట్ల సతీష్, జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం కార్యకర్తలు కష్ణ, శ్రీకాంత్, ఉమేష్ పాల్గొన్నారు.

మురళికి వాకార్స్ ఘన సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుడిగా నియమితుడైన వాకర్స్ క్లబ్ సభ్యుడు ఓలం మురళిని ఆదివారం అమీనాపురం వాకర్స్ ట్రాక్ వద్ద సభ్యులు ఘనంగా సత్కరించారు. బచ్చు పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మురళిని వాకర్స్ క్లబ్ సభ్యులు ఓలం రాజేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, ఓలం కష్ణమూర్తి, ఉప్పల ఏకాంతం, ఓలం సతీష్, ఓలం శ్రీనివాస్ (రోహిణి), బండి సంపత్ కుమార్, కోయగూర యాకూబ్ రెడ్డి, చిద్రాల వసంత రావు, మడుపు కృష్ణమూర్తి, కొత్త పల్లి శేఖర్, దూది కట్ల రామాచారి, చందా గోపి, వెంకటేశ్వర్లు, గిరి, పిన్ని రాము సన్మానించారు.

పవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరవ తరగతితో పాటు, ఏడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవిబాబు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతిలో 30 బాలురు, 30 బాలికల సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఈ నెల 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, మే 7న అర్హత పరీక్ష నిర్వహించి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు. ఏకలవ్య గురుకులంలో సీబీఎస్ పద్ధతిలో అధునాతన బోధన వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఆన్ లైన్ లో చెక్ చేసుకోవాలని తెలిపారు.

క్రైస్తవుల అధ్వర్యంలో ఘనంగా మ్రాని కొమ్మల ఆదివారం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ ఆర్ సియం చర్చి అధ్వర్యంలో వివిధ క్రైస్తవ సంఘాల అధ్వర్యంలో మ్రాని కొమ్మల ఆదివారాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చి లలో నుండి క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ఏసుక్రీస్తు బోధనలను స్మరిస్తూ ఈత కొమ్మల చేత పట్టుకుని పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ సియం చర్చి ఫాదర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ అనాడు యెరూషలేము నగర వాసులు ప్రభువు పట్ల ప్రేమతో యెరూషలేము నగరంలోకి ఆహ్వానించారో దానిని అనుసరిస్తూ నేడు క్రైస్తవ భక్తులు తమ గ్రామంలోకి, కుటుంబం లోకి అహ్వానిస్తూ శ్రమల ఆదివారాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం అయా చర్చి లలో ఆరాధాన గీతాలు అలపిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ సియం చర్చి ఫాదర్ తంబి జోసఫ్, సిస్టర్‌లు టెస్సీ, జైస్,అంజల,రోశ్నిజరిలిన్ తదితరులు ఉన్నారు.

మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఐలయ్య

నవతెలంగాణ-గార్ల

గార్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు కవి,రచయిత పంజాల ఐలయ్య తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్‌త్యాగరాయ గాన సభ లో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఉగాది మహానంది జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం లో అందజేశారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఐలయ్య కు హైదరాబాద్ సరస్వతి మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ ,గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత,వంగాల శాంతికష్ణ ఆచార్య చేతుల మీదుగా జాతీయ పురస్కారం తో పాటు మహానంది జ్ఞాపిక ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు ,ఈ కార్యక్రమం లోపోలోజు భాస్కరాచార్యులు , తెలుగు వెలుగు సాహితీ వేదిక కార్యక్రమ నిర్వాహకులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్‌ప్రముఖ కవి, రచయిత, జలమండలి అధికారికొండా మోహన్ ,చైర్మన్, ఉగాది మహానంది జాతీయ పురస్కారాల నిర్వహణ కమిటి రంగిశెట్టి రమేష్,వేములవాడ మదన్మోహన్ ఆచార్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక, అప్పనపల్లి భాస్కరాచారితదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష కిడ్స్ అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిడ్స్ అందించినట్లు ఎన్జీఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు చిర యాకాంతం గౌడ్ తాళ్ల మహిపాల్ రెడ్డి తెలిపారు మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామం లోని పదో తరగతి విద్యార్థులు 30 మందికి ప్యాడు పెన్సిల్ రబ్బర్ స్కేల్ పరికరాలను అందించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతుందన విద్యార్థులు కష్టపడి ఇష్టతో చదివి మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతతతో పరీక్షలు రాయాలని అన్నారు మొదటగా ప్రశ్న పత్రాన్ని చదివి అర్థం చేసుకొని అడిగిన ప్రకారం బిట్స్ వైస్ గా తప్పులు లేకుండా కొట్టివేత లేకుండా స్పష్టతతో ప్రతి విద్యార్థి రాయాలని అన్నారు అలా రాసినపుడే విద్యార్థి ఉన్నంత స్థాయికి వెళ్లడం కోసం ఆస్కారం ఉంటుందని అన్నారు ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించి మన బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామం జిల్లాలో మొదటి ర్యాంకు సాధించే విధంగా విద్యార్థులు కషి చేయాలని అన్నారు గతంలో కూడా కొంత మంది విద్యార్థులకు చదువుకోవడం కోసం స్టడీ మెటీరియల్ కూడా అందించామని ఈరోజు పరీక్ష చేయడానికి వారి కావాల్సిన మౌలిక పరికరాలైన పరీక్ష ప్యాడు పెన్నులు రబ్బరు స్కేలు పెన్సిల్ తదితర వాటిని అందిస్తున్నామని అన్నారు విద్యార్థులు అభివద్ధి చెందాలంటే ఈ పదవ తరగతి మొదటి మెట్టు అని దీని అధిగమించేందుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రెజరీ సింగారపు . యకేష్ సభ్యులు జెల్ల ఉపేందర్, అజీమ్, ఉమేష్ లు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5
జయశంకర్-భూపలపల్లి, ములుగు, హనుమకొండ
సోమవారం 03 ఏప్రిల్ 2023

పెద్దతూండ్ల నాయీబ్రాహ్మణ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ వేసినట్టు ఆ సంఘం భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి శ్రీధర్ ఆదివారం తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడుగా మందపల్లి రఘు, ప్రధాన కార్యదర్శిగా మందపల్లి రమేష్, ఉపాధ్యక్షుడుగా మందపల్లి రాజు, కోశాధికారిగా ఉషాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ మండల అధ్యక్షుడు విజ్జగిరి రాజు, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి తిరుపతి, ప్రచార కార్యదర్శిగా బొమ్మకంటి మధుకర్ పాల్గొన్నారు.

ఇప్పలపల్లిలో పెద్దగొల్ల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం యాదవులు ముఖ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దగొల్ల కమిటీ నియమించారు. పెద్దగొల్లగా పోచంపల్లి వెంకయ్య, సారిగొల్లగా కోడారి మల్లేష్, పునాటి గొల్లగా అబ్బనవేన ఓదేలు, రాజుగొల్లగా అక్కల మల్లేష్, ఒగ్గుగొల్లగా కావాటి చిన్న కొమురయ్య, సలహాదారుగా అబ్బనవేన పోచయ్య ఎన్నికయ్యారు.

శ్రీ పట్టాభి రామస్వామి ఆలయంలో శోభాయాత్ర

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో శోభాయాత్ర బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల పెళ్లి గోవర్ధన్. ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని సాయిబాబా దేవాలయం నుండి శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం వరకు మోటార్ సైకిళ్ల తో భారీ ఎత్తున శోభాయాత్రను చాలా ఏళ్ల తర్వాత నిర్వహించారు

శివాజీని పరామర్శించిన ఇనగాల

నవతెలంగాణ-దామెర



గత నెల 28న ప్రత్యర్థుల చేతిలో గాయపడి చికిత్స పొంది తున్న ఆరే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీని హైద రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో ఆయనను పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రామరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ ఆయనను గాయపరిచిన వ్యక్తులు రోడ్డుపై తిరుగుతుండగా తెలంగాణ ప్రభుత్వం వారిని అరెస్టు చేయకుండా వదిలేసి చూస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నేరం చేసిన వాళ్ళు యదేచ్ఛగా తిరుగుతున్నారని వారిపై ఎలాంటి చట్ట రీత్యా చర్యలు తీసుకోకపోతే వారికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

ఘనంగా మట్టల ఆదివారపు వేడుకలు

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల పరిధి సిఎస్ఐ చర్చిలో ఆదివారం ఘనంగా మట్టల ఆదివారపు వేడుకలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఈతమట్టలు పట్టుకుని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.. అనంతరం ప్రార్థన మందిరంలో రెవ ఇ సహోదర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇ స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్ట్రేట్ సెక్రటరీ గోపి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజిలిజం సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, స్త్రీల మైత్రి సెక్రెటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, తదితరులు ఉన్నారు.

కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి నియోజకవర్గ నాయకుడు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. బిజెపి నాయకులు , స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గుల్లపెల్లి రమేష్, దొమ్మటి కార్తిక్, ప్రెసిడెంట్ గుల్లేపల్లి విజేందర్, గుల్లేపల్లి మధు, గుల్లేపల్లి స్వామి, గుళ్ళెపెల్లి రాజు, గుల్లేపల్లి రాజేంద్రప్రసాద్, మడ్డి కుమారి, మడ్డి మల్లేష్, స్వామి వినయ్, గౌడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జేఏసీ అధ్యక్షులు బిక్షపతి ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ను ఆదివారం ఉదయం ముందస్తుగా ములుగు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ములుగు పట్టణానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ ఇతర మంత్రులు వస్తున్న సందర్భంగా గిరిజన యూనివర్సిటీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని గతంలోనే బిక్షపతి డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అరెస్టులకు భయపడి ప్రసక్తే లేదని, గిరిజన యూనివర్సిటీ సాధించేవరకు ఉద్యమాలు కొనసాగుతాయని అన్నారు. ములుగు పట్టణానికి వస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ గిరిజన యూనివర్సిటీ ఏర్పా టుపై స్పష్టమైన ప్రకటన చేయాలని బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. కాగా బిక్షపతి గౌడ్‌ను విడుదల చేయాలని గౌడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు అంతటి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతి చేయకుండా అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.

ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులను సమర్పించాలి

జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జీఓ నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీ కరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వులు సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తు లు చేసుకునేందు కు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని, మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సుబేదారి : ప్లాట్ల క్రమబద్దీకరణ దరఖాస్తు గడువు పెంచారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జీవో 58, 59ల కింద నిరభ్యంతర ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 30వ తేదీ వరకు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జీవో 58, 59ల కింద ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న నివాసిత ప్లాట్ల క్రమబద్దీకరణకు ఇప్పటి వరకు 2014 జూన్ 2 కటాఫ్ తేదీ ఉండగా, దానిని ఇప్పుడు 2020 జూన్ 2 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం గత మార్చి 17న జీవో 29ని జారీ చేసిందన్నారు. ప్లాట్ల క్రమబద్దీకరణకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్దిదారులు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

ప్రజలను ఆకట్టుకుంటున్న శ్యామ్ జాగృతి చైతన్య కళా యాత్ర

నవతెలంగాణ - ములుగు



పోరిక శ్యామల్ నాయక్ చేపట్టిన జాగృతి చైతన్య కళాయాత్ర ప్రజలను ఆకట్టుకుంటుంది. కళా యాత్రలో భాగంగా ములుగు మండలంలో ఆదివారం జంగాల పల్లి లో సర్పంచ్ మస్రగాని అనిత వినయ్ కుమార్ అనుమతి తో గ్రామ వార్డు మెంబర్స్ తో కలిసి ఇంటింటికి ఆత్మీయతగా పలకరిస్తూ ర్యాలీగా వెళుతూ ఓటు చైతన్యం గురించి వివరిస్తూ గ్రామంలో తిరిగారు. సాయంత్రం 7 గంటలకు శ్యామ్ కళాబందం వారిచే మూఢనమ్మకాల గురించి బాల్య వివాహాలు చేయకూడదని ఆటపాటల ద్వారా వివరించారు. జంగాలపల్లి గ్రామంలో శ్యామ్ కళా యాత్ర మస్రగాని అనిత వినయ్ కుమార్ సర్పంచ్ అనుమతితో ఉప సర్పంచ్ మొగిలి, వార్డ్ సభ్యులు జంగాలపల్లి గ్రామ టప్పు కష్టయ్య ద్వారా గ్రామం ప్రాచుర్యం పొందింది అన్నారు. సాయంత్రం 7గంటలకు ఎస్సీ కాలనీలో శ్యామ్ కళాబందం కార్యక్రమం 500 మంది ఆడ మగవారు వీక్షిస్తుండగా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ మేడంలు వసంత బోల్లి కవిత మరియు ఆశ వర్కర్లు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మేడం ఆనతితో బాలింతలకు అందరికి చిరుధాన్యాల ఆవశ్యకత గురించి అంగన్వాడీలను ఏ విధంగా వాడుకోవాలి శ్యామ్ 10 మంది కళాకారులతో కలిసి ఆటపాట ద్వారా వివరించారు. వార్డ్ మెంబర్ మేకల సుశీల, గ్రామ పెద్దమనుషులు మేకల మొగిలి నూనె బాగా శంకర్ మామిడి చెట్టు వెంకన్న అందరి సమక్షంలో దాసి వనమాల, శ్యామల్ నాయక్ ఘంటసాల సుశీల పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు. శ్యామ్ చేసే జన చైతన్య కళాయాత్రలో స్వచ్ఛందంగా జంగాలపల్లి గ్రామ కళాకారులు బొచ్చు అరుణ్ కుమార్, రేణుకుంట్ల శ్రీధర్, ఇనుముల రంజిత్, దూడపాక రాజేందర్ మరియు బోదానంద దాసి వనమాల ని పోరిక శ్యామల్ నాయక్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దమనుషుల అందరూ కలిసి శ్యామ్ నిండు నూరేళ్లు బ్రతకాలని రాజకీయంలోకి రావాలని నినాదాలు చేశారు. శ్యామ్ మీ కోరికను మన్నిస్తాం అని చెప్పారు.

'గండ్ర' పాలనలోనే అభివృద్ధి : సర్పంచ్

నవతెలంగాణ - శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాలనలోనే శాయంపేట గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామంలోని పాత పోలీస్‌స్టేషన్ నుండి ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆదివారం సర్పంచ్ రవి పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో గ్రామంలో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, గ్రామ నర్సరీ, రైతు వేదిక నిర్మాణా లతోపాటు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వలపదాసు శ్రీరాములు, మంత్రి స్రవంతి రాజు, నాయకులు మామిడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండలం ఏర్పాటుకు మద్దతు ప్రకటించాలి

నవతెలంగాణ - ములుగు

మల్లంపల్లి మండల ఏర్పాటుకు మద్దతు ప్రకటించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మల్లంపల్లిని మండలం ఏర్పాటు చేస్తానని ఎన్నికల సభలో హామీ ఇచ్చి నాలుగేళ్ల దాటిందని అన్నారు. మల్లంపల్లి మండల ఏర్పాటుకు మద్దతుగా నిలవాలని, ప్రభుత్వాన్ని తమ పక్షంగా ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు ప్రధాన కార్యదర్శి కానుగంటి సతీష్, నాయకులు అల్లెపురాజు , కుక్కల సంపత్, బక్కి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలి

ములుగు జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా టౌన్ అధ్యక్షుడు మరాఠీ రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం బండి సంజయ్‌కు వినతిపత్రం అందించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ వందరోజుల్లో పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన ప్పటికీ కాలయాపన చేస్తున్న బిజెపి అధిష్ఠానం మాదిగల ఆగ్రహానికి గురికాకుండా ఎస్సీ వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఎస్ రద్దుకు మద్దతు ఇవ్వండి

సిపిఎస్ రద్దుకు మద్దతు ఇవ్వాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం అందించారు. తన వంతు ప్రయత్నం తప్పక చేస్తానని బండి సంజయ్ అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జాయింట్ కన్వీనర్ ఏళ్ల మధుసూదన్, కో కన్వీనర్ లు అన్నవరం రవికాంత్, గుల్ల గట్టు సంజీవ, హెట్కర్ సమ్మయ్య, జెట్టి సుభాష్, కలాలి మొగిలి, మక్బూల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఆర్సి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో భాషవేని కొమురయ్య మతి చెందగా వారి కుటుంబాన్ని ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొయ్యల రమేష్ తో కలిసి ఆదివారం పరామర్శించారు. మిత్రుడు కొమురయ్య చనిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుడైన అతని కుమారుడు దేవేందర్‌కు ఆర్థిక సహాయం చేశారు. అధికారులకు ఫోన్ చేసి మతుని తల్లికి వద్ధాప్య పెన్షన్, భార్యకు వితంతు పెన్షన్ త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వపరంగా వచ్చే ఏదైనా సహాయాన్ని అధికారులతో మాట్లాడి ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. యాదవ సంఘం నాయకులు,కుల పెద్దమనిషి భాషవేని చిన్న స్వామి, కొడారి సమ్మయ్య, పెద్ద స్వామి, మల్లేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన సుదమల్ల రంగయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. బాధిత కుటుంబానికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆదివారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి చేయుతనిచ్చారు. అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. నాయకులు నరేశ్‌రావు, లింగయ్య, శ్రీనివాస్, మొగిలి, నరేష్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో దుర్గం అంకయ్య మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ పరామర్శించి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్వావిలాల తిరుపతివావిలాల తిరుపతి ఇటీవల చనిపోయాడు. ఆయన కుటుంబానికి ఆదివారం రోజున అమరేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షులుపట్టి వెంకటస్వామి రూ.6వేల16, ఇదే గ్రామానికి చెందిన లోటపేటలో లక్ష్మీనారాయణ చనిపోయి ఏడాది కావడంతో అతని కుటుంబానికి రూ.2000 ఆర్థిక సాయం చేశారు యూనియన్ ఉపాధ్యక్షులుగుజ్జుల స్వామి మాజీ అధ్యక్షులు గుజ్జుల వెంకటేష్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

కేవీపీఎస్ బైక్ యాత్రలు : మహేందర్

నవతెలంగాణ - కాటారం

ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను పురస్కరించుకొని , కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 4 తేదీ నుండి బైక్ యాత్రను ప్రారంభించడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. నేటి పాలకులు మనుధర్మ వారసులు ఈ మనుధర్మమే దళిత గిరిజన మహిళ బహుజన వర్గాలకు విద్య, ఆస్తి, ప్రజా పరిపాలన లాంటి అనేక హక్కులను నిరాకరించి వేల సంవత్సరాలుగా అంటరాని వారిని పెట్టి చాకిరి చేయించుకుని బానిసలుగా తయారు చేశారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా చదువు, ఆస్తి, భూమి, ఉద్యోగం, రాజకీయం లాంటి హక్కులను అనిగారిన వర్గాలకు లభించాయని అన్ని రంగాలలో అభివద్ధి చెందుతూ చైతన్యం అవుతున్నారని తెలిపారు. ఈనెల 4 తేదీన కాటారం మండలంలో పూలే, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను ప్రారంభిస్తున్నామని మహేందర్ తెలిపారు. ఈ బైక్ యాత్రలను కాటారం మండల ప్రజలు జయప్రదం చేయవలసిందిగా ప్రజలను కోరారు.